Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 132 విశాఖపట్నం, 4 మార్చి 2025 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

- ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
- రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం
- వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, (విశాఖ సమాచారమ్):- తిరుపతిలోని రాక్‌మ్యాస్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్...పారిశ్రామిక అవరసరాల కోసం పీఎఫ్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతిక కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు.

లక్ష్యానికి తొలి అడుగు ఇది

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలిఅడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

వనరులు...వినియోగించుకోండి

విస్తారమైన తీరప్రాంతం, (మిగతా 2లో)

710 ఓట్ల ఆదిత్యతో గాదే గెలుపు

రఘువర్మ ఓటమి కూటమి ఓటమి కాదు.టిడిపి, జనసేన పార్టీల ఓటమి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలికి జరిగిన ఎన్నికలలో పి.ఆర్.టి.యు బలపరిచిన గాదే శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఆయనకు రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు అనంతరం 9237 ఓట్లు లభించగా,ప్రధాన ప్రత్యర్థి ఎపిటిఎఫ్ బలపరిచిన సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కు 8527 ఓట్లు లభించాయి. దీంతో రఘువర్మపై 710 ఓట్ల ఆధిక్యతతో శ్రీనివాసులు నాయుడు గెలుపొందారు శ్రీనివాసులు నాయుడు, తొలిసారిగా 2007 లో పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.మరోసారి 2013 లో జరిగిన ఎన్నికలలో కూడా విజయం సాధించారు. అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి చెందారు.2019 లో ఎపిటిఎఫ్ బలపరిచిన పాకలపాటి రఘువర్మ విజయం సాధించారు. మరోసారి శ్రీనివాసులు నాయుడు గెలుపొందడంతో, మూడోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లుగా చెప్పవచ్చు.ఈసారి జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన పార్టీలు సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న రఘువర్మకు మద్దతు తెలిపాయి.కూటమిలో భాగస్వామిగా ఉన్న బిజెపి అనుబంధ ఉపాధ్యాయ సంఘం రఘువర్మకు మద్దతు ఇవ్వాల్సి ఉండగా, అలా చేయలేదు.గాదే శ్రీనివాసులు నాయుడుకు మద్దతు (మిగతా 2లో)

త్వరలో మెగా డీఎస్సీ

16,347 టీచర్ పోస్టుల భర్తీ: మంత్రి లోకేశ్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని చెప్పారు. "రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడలను పూర్తిచేయాలంటే రూ.3వేల కోట్లు ఖర్చు అవుతుంది. మన బడి-మన భవిష్యత్తు.. నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. 'డ్రగ్స్ వద్దు బ్రో'.. అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాల, కాలేజీల్లో 'ఈగల్' బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఇచ్చిన స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు చేస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. దీంతో 12 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. దీనికి ఓ ప్రత్యామ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. సభ్యుల సలహాలు తీసుకుని ముందుకు వెళతాం. రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పాఠశాలల వద్ద సీసీ టీవీలు, లైటింగ్ ఏర్పాటు చేస్తాం. 'లెర్నింగ్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ ఏపీ' కింద సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎల సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో.. అలా మనం కూడా చేద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు.

అలా చేస్తే టీవీలు పగిలిపోతాయి

మెగా డీఎస్సీపై వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. ఆ పార్టీ సభ్యులు హాజరుకానప్పటికీ తాను సమాధానమిస్తానని సభాపతి స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు తెలిపారు. దీనిపై రఘురామ స్పందిస్తూ టీవీలో అయినా వైసీపీ సభ్యులు సమాధానం చూసుకుంటారని చెప్పగా.. "అలా చేస్తే టీవీలు పగిలిపోతాయి" అని లోకేశ్ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

మూడు రాజధానులనేది అప్పటి మా విధానం - బొత్స యూటర్న్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- మూడు రాజధానులే తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు గంభీరంగా చెప్పి మట్టికరిచిన వైసీపీ.. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు... ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని (మిగతా 2లో)

ఆస్కార్-2025 విజేతలు వీరే..

ఉత్తమ సహాయ నటుడు కీరన్ కల్కిన్

యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా మొదలైంది. 'ఎ రియల్ పెయిన్' చిత్రంలో నటనకుగానూ కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా ఆస్కార్ అందుకున్నారు.

ఇక ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా 'వికెడ్' చిత్రానికిగానూ పాల్ తేజేవెల్‌కు ఆస్కార్ రాగా, ఉత్తమ యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్‌గా 'ఇన్ ది షాడో ఆఫ్ ది సైప్రెస్' ఎంపికైంది.

మరోవైపు 97వ అకాడెమీ అవార్డుల కోసం వైవిధ్యమైన చిత్రాలు ఎంపికయ్యాయి. ఈ వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల (మిగతా 2లో)

గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థ : మంత్రి అనిత

అమరావతి, (విశాఖ సమాచారమ్):- గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు అమె (మిగతా 2లో)

బ్లూ ఫ్లాగ్ గుర్తింపులో అప్రమత్తంగా ఉండాలి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న గంటా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణలో చోటు చేసుకున్న పొరపాట్లు భవిష్యత్ లో పునరావృతం కాకూడదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అసెంబ్లీ జీరో అవర్ లో ఆయన మాట్లాడుతూ దేశంలోని 10 బ్లూ ఫ్లాగ్ బీచ్ లలో ఒకటైన రుషికొండ బీచ్ ను సెలవు రోజుల్లో 70 వేల నుంచి లక్ష మంది టూరిస్టులు సందర్శిస్తారని తెలిపారు. బీచ్ లో సీసీ కెమెరాలు, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, పార్కింగ్ వంటి ప్రమాణాలు సరిగా లేనందున బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తాత్కాలికంగా రద్దయ్యిందన్న వార్త ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. గుర్తింపు రద్దవడం వల్ల రుషికొండ బీచ్ కు టూరిస్టుల సందర్శనపై ప్రభావం పడుతుందన్నారు. టూరిజం శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పటికీ, ఇలా ఎందుకు జరిగింది, బాధ్యులు ఎవరు అనేది గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లూ ఫ్లాగ్ కమిటీ గుర్తింపు పునరుద్ధరించేలా బీచ్ లో ప్రమాణాలను పాటించాలని, బ్లూ ఫ్లాగ్ గుర్తింపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టూరిజం, ఐటీ విశాఖ అభివృద్ధికి రెండు కళ్లని గంటా చెప్పారు.

అన్నదాతకు ఆసరా

- వ్యవసాయ కనెక్షన్లు, ఉచిత విద్యుత్ కు రూ.12,400 కోట్ల వ్యయం
- పగటి పూట రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్
- అనతి కాలంలోనే రైతులకు 22,709 కనెక్షన్లు
- అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖకు సంబంధించి సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు ఏడాదికి రూ.12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి... మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ.2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు. డిస్కంలల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి విమర్శించారు. స్థంబాలు, ట్రాన్స్ మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా స్థిరీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.

పగటి పూటే రైతులకు 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా...

పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ మొదలు (మిగతా 2లో)

ఎం జి హెచ్ స్కూల్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి మున్సిపల్ గవర్నమెంటు హైస్కూల్, 1968- 1969 టెన్త్ క్లాస్, ఎస్.ఎస్.సి.ఫస్ట్ బ్యాచ్ 55 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం స్థానిక జార్జ్ క్లబ్ లో పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఘనంగా జరుపుకున్నారు.55 సంవత్సరాల తర్వాత మనందరం కలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని విశాఖపట్నం ప్రేమ సమాజం అధ్యక్షులు బుద్ధ శివాజి అన్నారు, సమావేశంలో ఆనాటి మిత్రుల వలకరింపులు, యోగక్షేమాలు, తెలుసుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకొని ఆనందించారు. సమావేశంలో 70 సంవత్సరములు పైబడిన వారందరూ ఒకచోట కలవడం భాగ్యంగా ఉందని చాలా సంతోషంగా ఉందని రేలంగి సూర్యప్రకాశరావు (హైదరాబాద్) అన్నారు.ఈ సమావేశంలో 35 మంది పూర్వపు మిత్రులు కలుసుకొని కుటుంబ సమాచారాలను అడిగి తెలుసుకుని భవిష్యత్తులో కూడా ఇలాగే ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుందామని అనుకున్నారు. సమావేశంలో డాక్టర్ ఎం.బి.వి స్వామి, పదాల గణపతి రావు, బొల్లాప్రగడ కన్నాజీరావు, బుద్ధ వీరు నాయుడు , కేవిం నాయుడు తదితరులు పాల్గొన్నారు బాల్య మిత్రులందరికీ గ్రూప్ ఫోటో తీసి, ఆత్మీయ కలయిక కు గుర్తుగా ప్రతి ఒక్కరికి ఒక గిఫ్ట్ గా అందజేశారు.

ఎస్పీ ఆదేశాలకు మహిళా దినోత్సవ వారోత్సవాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్):- 2025 సందర్భంగా జిల్లా ఎస్పీ గారి మహిళా దినోత్సవ వారోత్సవాలు - ఆదేశాల మేరకు స్కూల్ పిల్లలకు లింగ సమానత్వంలో పురుషుల అవసరమైన పాల్గొనటం మరియు సాంప్రదాయ పితృస్వామ్య విధానాల సవాళ్లు" అనే అంశంపై రావికమతం జెడ్పిహెచ్ పాఠశాలలో వ్యాస రచనా పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి హైవే పెట్రోల్-3 పోలీసులు ప్రథమ చికిత్స

అనంతరం ఆసుపత్రికి తరలింపు

హైవే పెట్రోల్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా నేషనల్ హైవేలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు 9 హైవే మొబైల్ వాహనాలు పనిచేస్తున్నాయి. ఏటి ప్రధాన లక్ష్యం ట్రాఫిక్ కట్టి, రక్తస్రావం తగ్గించే చర్యలు క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, అత్యవసర సేవలు నిర్వహించడం.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మార్గదర్శకంలో హైవే పెట్రోల్ పోలీస్ సిబ్బందికి ఇటీవల రోడ్డు ప్రమాదాల సందర్భంలో అత్యవసర ప్రథమ చికిత్స అందించే శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణను ఆసుపరిస్తూ, ఎలమంచిలి హైవే పెట్రోల్ వాహనం ఎన్టీపాలెం నుండి రేగుపాలెం వరకు నేషనల్ హైవేలో పెట్రోలింగ్ చేస్తుండగా, గరదాబా జంక్షన్ వద్ద ఓ ద్విచక్ర వాహనదారుడు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్నారు.తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రోల్-3 పోలీసులు హెూంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు సహాయంతో బాధితుని కాలుకు కదలకుండా కట్టు తీసుకున్నారు. అనంతరం, సమీప ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో వాహనదారులు పోలీసుల స్పందనను ప్రశంసించారు.పోలీస్ యూనిట్ డాక్టర్ తబస్సుం అరా హైవే మొబైల్స్ పోలీసులకు అత్యవసర సేవల శిక్షణ అందించడం ద్వారా మరింత మందికి సహాయం చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం 9 హైవే మొబైల్ వాహనాలకు ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా ఎస్పీ హైవే పెట్రోల్-3 ఏ.ఎస్.ఐ ఎల్.రాజారావు, హెూంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు లను అభినందిస్తూ, వారి తక్షణ స్పందనకు గుర్తింపుగా నగదు పురస్కారం ప్రకటించారు. బాధితునికి ప్రాణాపాయం కలగకుండా, తక్షణమే సహాయం అందించడం అభినందనీయమని అన్నారు.

ఈనెల ఐదున గుడ్ షెఫర్డ్ వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఈనెల ఐదున గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ ఎ పాల్ తెలిపారు. హైస్కూల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలో ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటలకు వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయని చెప్పారు. ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్ వచ్చేస్తారని అలాగే మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ పాల్గొంటారని తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులుచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1978లో ఏర్పాటుచేసిన పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు . ఇ క్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. నూటికి నూరు శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఎందరో ఉన్నారని తెలిపారు ఇంగ్లీష్ అనర్థళంగా మాట్లాడగలరని ఇక్కడ విద్యార్థుల గురించి ఆయన వివరించారు వార్షికోత్సవం సందర్భంగా సందర్భంగా 30 నిమిషాల పాటు . శ్రీకృష్ణదేవరాయలు తిమ్మరుసు మధ్య ఉన్న మైత్రి బంధాన్ని నాటకీయంగా విద్యార్థులు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 47వ వార్షికోత్సవ వేడుకలుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికీ పూర్తి చేయడం జరిగిందన్నారు అహ్వానితులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయాలని కోరారు

ప్రారంభ మైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

● 466 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరు.. ● 14 మంది గైర్హాజర్. ● చింతపల్లివలీక్షా కేంద్రాలును తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్.అభిషేక్ గౌడ్. ● స్క్వాడ్ అధికారులు..

చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల కు రెండు పరీక్ష కేంద్రాల నుంచి 466 మంది విద్యార్థులు హాజైనట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ ఆర్ జె సి. ప్రిన్సిపాల్ కే గోవిందరావు, రామేశ్వరం లు తెలిపారు..

మార్చి ఒకటి తేది నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన విషయం తెలిసిందే.

ఈ మేరకు చింతపల్లిలో ఏర్పాటుచేసిన రెండు ఇంటర్ పరీక్ష కేంద్రాలకు గాను 480 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 466 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, 14 మంది గైర్హాజర్ అయ్యారని ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్ లు తెలియజేశారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 322 మంది విద్యార్థులకు గాను 314 మంది విద్యార్థులు హాజరయ్యారని అలాగే 8 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని , అదేవిధంగా ఏపి గురుకుల కళాశాల లో 158 మంది విద్యార్థులు గాను 152 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరయ్యారని 6 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని వారు తెలిపారు..

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ..

స్క్వాడ్ అధికారులు..

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యం లో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు...

అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల,

ఏపీ ఆర్ జూనియర్ కళాశాలలో జరుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించి స్క్వయింగ్ స్క్వాడ్ అధికారులు కూడా ఈ పరీక్ష కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు...

ఈ నేపథ్యంలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు(సెకండ్ లాంగ్వేజ్ పేపర్) తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి...

చిరుధాన్యాల రైతుల కొరకు మిల్లెట్ కిసాన్ మేళా మరియు ఇండస్ట్రీ మీట్

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- శ్రీ మత్స్యదేవత ఎఫ్ పి ఓ ద్వారా 40 మంది రైతులను భ.వ్య.వ.మం - భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐ ఐ ఎం ఆర్) హైదరాబాద్ చిరుధాన్యాల రైతుల కొరకు మిల్లెట్ కిసాన్ మేళా మరియు ఇండస్ట్రీ మీట్ మార్చ్ 3-4 2025న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. ఈ మేళా శాస్త్రీయ సాగు, జీవవైవిధ్య పరిరక్షణ, పోషకాహార విలువలతో కూడిన చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ లాంటి అంశాలపై, వ్యవసాయ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ఐఐఎంఆర్ ద్వారా ఏర్పరచబడిన రైతు సంఘాలు అనగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మరియు ఒడిస్సా రాష్ట్రాల నుంచి 2000 నుంచి 4000 వేల మంది పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే వివిధ చిరుధాన్యాల వంగడాల గురించి మద్దతు పథకాల గురించి ఆధునిక వ్యవసాయ యంత్రాల గురించి అవగాహన కల్పించబడుతున్నది. ఈ కార్యక్రమం ద్వారా చిరుధాన్యాల రైతులు ఆధునిక సాగు పద్ధతులు వాటి సాంకేతికతలను తెలుసు కొని ఆచరించుటకు ఉపయోగపడుతుంది. ఐఐఎంఆర్ ప్రమోట్ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో శ్రీ మత్స్య దేవత ఎఫ్ పి ఓ, జి. మాడుగుల మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి పాల్గొనడమే కాకుండా ఎఫ్ పి ఓ స్టాల్ (ట్రైబల్ ప్రొడక్ట్స్, చిరుధాన్యాలు మరియు చిరుధాన్యాల వంటకాలు) సీ పెట్టడం జరుగుతుంది. దీనికి గాను 40 మంది రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి మేళా లో పాల్గొంటున్నారు. డాక్టర్. సి తార సత్యవతి డైరెక్టర్ ఐ ఐ ఎం ఆర్, డాక్టర్. సంగప్ప, డాక్టర్. శ్రీనివాస బాబు మరియు ఇతర శాస్త్రవేత్తలు కలిసికట్టుగా ఈ మేళాను నిర్వహిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తంమీద్మ 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది.

హీరో ఫ్యూచర్ ఎనర్జీస్

2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారతదేశం, యూకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9 జిడబ్ల్యూ సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్వహిస్తూ రూ.1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 జిడ్బ్ల్యూకి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది.

రాక్‌మాన్ ఇండస్ట్రీస్

1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ అల్యూమినియం డై-కాస్టింగ్ భాగాలు, అధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారీదారు. లుధియానా, హరిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడోదర, తిరుపతి ప్లాంట్లతో రూ.2,390 కోట్ల వార్షిక ఆదాయం కలిగి ఉంది. ఏరోస్పేస్, హై-ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లోకి ప్రవేశించింది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీనివాస్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్జల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌషిక్ మన్నా, ఓమ్నియం సీఈవో అర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

710 ఓట్ల ఆదిత్యతో గాదే గెలుపు

తెలిపింది.దీంతో కూటమి పార్టీలలో విభేదాలు వచ్చాయని భావించవచ్చు.గాదే శ్రీనివాసులు నాయుడు విజయంతో,కూటమి పార్టీలకు ఎదురు దెబ్బ తగిలింది అని చెప్పే కంటే, తెలుగుదేశం,జనసేన పార్టీలకు ఎదురు దెబ్బ అని చెప్పడం సరైనది అవుతుంది.రఘువర్మకు మద్దతుగా,టిడిపి, జనసేన పార్టీలకు చెందిన, ఎమ్మెల్యేలు,మంత్రులు, పార్టీలకు చెందిన నియోజకవర్గాల స్థాయి నాయకులు బహిరంగంగా మద్దతు ఇచ్చారు.అయితే బిజెపి నాయకులు మాత్రం,గాదే శ్రీనివాస నాయుడుకు బహిరంగంగా మద్దతు తెలపలేదు.బిజెపి కి చెందిన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ఒక్కరే, ప్రారంభంలో మద్దతు ప్రకటించారు.ఈ ప్రకటన ఆయన చేసేనాటికి, కూటమి పార్టీల తరపున ఏ ఒక్కరినీ అభ్యర్థిగా ప్రకటించి ఉండలేదు.అయితే సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ నామినేషన్ సమర్పించిన సందర్భంలో, నిర్వహించిన ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో టిడిపి కి చెందిన ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలిపారు.ఈ నేపథ్యంలో రఘువర్మకు మద్దతు తెలుపుతూ, రాష్ట్రస్థాయిలో టిడిపి జనసేన పార్టీలు బహిరంగంగా ప్రకటన చేశాయి.ఆ ప్రకటన వచ్చిన తర్వాత ఆ రెండు పార్టీల ఉత్తరాంధ్ర జిల్లాలలోని నాయకులందరూ,రఘువర్మకు మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.

మూడు రాజధానులనేది

పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. అమరావతి శ్మశానంలా ఉందంటూ గతంలో తాను వ్యాఖ్యానించడం నిజమేనని అంగీకరించిన బొత్స. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి అలా మాట్లాడానంటూ చెప్పుకొచ్చారు.

ఆస్కార్-2025 విజేతలు వీరే..

కార్యక్రమానికి వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమాన్టైబర్ చిట్‌చాట్ చేశారు.

ఆస్కార్ విజేతలు వీళ్లే..

ఉత్తమ సహాయ నటుడు - కీరన్ కైల్ కల్కిన్ (ది రియల్ పెయిన్)

ఉత్తమ స్క్రీన్‌ప్లే - అనోరా (సీన్ బేకర్)

ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే - కాన్క్లేవ్ (పీటర్ స్ట్రాగన్)

ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ - వికెడ్ (పాల్ తేజ్‌వెల్)

యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ - ఫ్లో

ఉత్తమ యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్ - ఇన్ ది షాడో ఆఫ్ ది సైప్రెస్)

ఉత్తమ మేకప్, హెయిల్‌స్టైల్ - ది సబ్‌స్టాన్స్)

గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థ : మంత్రి అనిత

సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కొనమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజి స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు.

"11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించాం. రాష్ట్రవ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రేవాజా ఎక్కువగా జరుగుతోంది. హెూం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కొనం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయి" అని మంత్రి వివరించారు.

అన్నదాతకు ఆసరా

పెడుతున్నామని ఆయన తెలిపారు.

అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లతో దొంగతనాలకు అడ్డుకట్ట...

రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. లో ఓల్టేజ్ తో పాటు అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మూడు డిస్కుంల పరిధిలో త్వరలోనే 70 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో జరుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలను నిలువరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్లలో ఉండే రాగి వైరు కోసమే దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఇకపై అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల విషయంలో వెంటనే కేసులు నమోదు అయ్యేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించామని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు. రాబోయే వ్యవసాయ సీజన్ సమయానికి రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా పగర్చుండేగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

దీపం 2 పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయండి

- అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, (విశాఖ సమాచారమ్):- దీపం 2 పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. దీపం పథకంలో గ్యాస్ సరఫరాదారులు అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం ఐటిడిఏ పి. ఓలు, సబ్ కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులు, గ్యాస్ కంపెనీలు, గ్యాస్ పంపిణీ దారులతో దీపం 2 పథకం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లబ్ధిదారులు గ్యాస్ తీసుకున్న తరువాత 48 గంటల్లో లబ్ధిదారుల ఖాతాలో నగదు చెల్లింపుల జమ చేయాలని స్పష్టం చేసారు. ఉచిత గ్యాస్ పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. గ్యాస్పంపిణీలో అవక తవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు.బాయింట్ కలెక్టర్ డా. ఎం.వె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని లబ్ధిదారుల నుండి గ్యాస్కు అదనపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీ పరిధిలో 15 కిలోమీటర్ల వరకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయాలని చెప్పారు. 15 కిలో మీటర్లు దాటితే రూ.30లు రవాణా చార్జీలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు ఉచిత గ్యాస్ నగదు 48 గంటల్లో జమకాకపోతే టోల్ ఫ్రీ నంబరు 14400 లేదా 1967 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ నంబర్లను అన్ని గ్యాస్ ఏజెన్సీలో ప్రదర్శించాలని సూచించారు.

జిల్లాలో దీపం 2 పథకంలో 11433 కనెక్షన్లలో 61 కనెక్షన్లు వినియోగంలో లేవని అన్నారు. వాటికి ఇకైవైసీ చేసి వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు. అదనపు వసూళ్లు చేస్తే గ్యాస్ ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి ఇకైవైసీ చేయాలన్నారు. లబ్ధిదారులకు గ్యాస్ డెలివరీ బాయ్స్ ఇకైవైసీ చేయాలన్నారు. లేదా మీ సేవా కేంద్రాలలో ఇకైవైసీ చేయించుకోవాలని సూచించారు.ఈ సమావేశం పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ (పర్యవల్) జిల్లా పౌర సరఫరాల అధికారి బి. గణేష్, ఐ ఓ.ఏ, హెచ్పిసిల్ అధికారులు, గ్యాస్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పంచాచాయితీ అనుమతి ఆమోదం లేకుండా పనులు చేస్తే సర్పంచ్ ను అవమానించినట్టే

రావికమతం, (విశాఖ సమాచారమ్):- పాఠశాలల మెర్జ్ విషయంలో గ్రామపంచాయతీల అనుమతి, ఆమోదం లేకుండా, ఎస్.ఎం.సి నిర్ణయాలతోనే పాఠశాల మార్పు, చేర్పులు చేయడం గ్రామ పంచాయతీల సర్పంచ్ లను అవమానపరచడమేనని మండలంలో కవగుంట గ్రామ సర్పంచ్ దాసరి సూర్య కుమారి పరహాలు అన్నారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యూపీ స్కూల్స్ నన్నింటినీ సమీపంలో ఉన్న హై స్కూల్స్ కి అరు,ఏడు, ఎనిమిది తరగతులను షిఫ్ట్ చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే యుపి స్కూల్ గా ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే ఒకే గ్రామపంచాయతీ పరిధిలో రెండు పాఠశాలలు ఉంటే హెడ్ క్వార్టర్ పాఠశాలకు శివారు గ్రామం పాఠశాలలో ఉన్న మూడు, నాలుగు, ఐదు తరగతులను షిఫ్ట్ చేయడం మిగిలిన ఒకటి,రెండు తరగతులను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు నడిపించవలసి వస్తుంది. ప్రైమరీ పాఠశాలను అన్నింటిని మోడల్ పాఠశాలలు గా మార్చు చేస్తూ ఆ పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు ఉండే విధంగా మార్పు చేస్తూ ఆ పాఠశాలకు ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క ఉపాధ్యాయుడు చొప్పున ఐదుగురు ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుంది. అయితే మేజ్జింగ్ విషయంలో ఒక యూపీ స్కూల్ నుంచి ఒక హై స్కూల్ కి మధ్య 3 కిలోమీటర్లు లోపు ఉండాలన్న నిబంధన మేరకు నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. మూడు కిలోమీటర్లు దాటి ఉన్న పాఠశాల ను ఆయా పాఠశాల యాజమాన్య కమిటీ నిర్ణయాల మేరకు యూపీగా ఉంచడం, లేదంటే ప్రైమరీ మోడల్ స్కూల్ గా మార్చుకోవడం అన్న నిర్ణయం వారి అభిప్రాయానికే వదిలి పెట్టడం జరిగింది. అయితే యూపీ స్కూల్గా ఉంచుకోవాలనుకునేటప్పుడు ఆ పాఠశాలకు ఐదుగురు టీచర్లు వరకు మాత్రమే ఉంటారని, ప్రత్యేకించి అరు ,ఏడు ,ఎనిమిది తరగతులకు స్కూల్ అసిస్టెంట్ పోస్టు రావని మండల విద్యాశాఖ వర్గాలు తెలిపిన సమాచారం. అయితే పాఠశాలల్లో ఒకరు ,ఇద్దరు ముగ్గురు ,విద్యార్థులున్నా సరే వారితోనే పాఠశాలలో నడపాలి తప్ప పాఠశాల మూత పడే పరిస్థితి లేదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని మండల విద్యాశాఖ వర్గాలు తెలిపాయి అన్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఏది ఏమైనప్పటికీ గ్రామపంచాయతీ స్థాయిలో పాఠశాల అభివృద్ధి, మార్పు చేర్పులు, దాని యొక్క బాగోగులు అనే విషయాన్ని గ్రామపంచాయతి ప్రథమ పౌరుడైన సర్పంచ్ అధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ, గ్రామ పెద్దలు, విద్యావంతులు, మెజారిటీ ప్రజల అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకోవలసి ఉన్నప్పటికీ ఆ దిశగా నోచుకోకపోవడం ప్రజాప్రతినిదులు అందరిని అవమానపరచడమేనని పలువురు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మండలాలకు పంపిన ఉత్తర్వులను ఆధారంగా తీసుకొని ఆయా పాఠశాలలకు తెలియపరచి పాఠశాల కమిటీ నిర్ణయాలతోనే మార్పు చేయడం సరికాదన్నారు. మండల స్థాయిలో ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మొదలగు వారి సూచనలు,సలహాలు, అభిప్రాయాలు తీసుకొని మార్పు, చేర్పులు చేయడం మంచిదని అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచినీటి సమస్య పరిష్కారం : ఎస్సై షణ్ముఖరావు

జి మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జి మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతి గృహంలో విద్యార్థి ను లు ఎదుర్కొంటున్న మంచినీటి తో పాటు పలు సమస్యలు పరిష్కరించామని ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. జి మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల వెళ్ళినప్పుడు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని పలు సమస్యలు తో బాధపడుతున్నామని ఈ విషయం వార్డెన్ మేడమ్ చెప్పిన పట్టించుకోలేదని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఎస్ఐ తెలిపారు. తాము మంచినీటి, విద్యుత్తు లైట్లు,ఫ్యాన్లు లేకపోవడంతో పాటు మరుగుదొడ్లు ప్లంబర్ మరమ్మతులు,వాటర్ స్టోరేజ్ కి ట్యాంక్ లేకపోవడం తాగడానికి నీటి సౌకర్యం లేకపోవడం,చుట్టుపక్కల తుప్పలు పెరిగిపోయి పాముల భయంతో ఉంటున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకు వచ్చారని ఎస్సై షణ్ముఖరావు తెలిపారు. దీంతో సిఆర్పిఎఫ్ 198 బి ఎన్. ఓసి రాజా కు తెలియజేయడంతో వారి సహాయంతో కళాశాల హాస్టల్లో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి రైటింగ్ మెటీరియల్ అందజేసి నూటికి నూరు శాతం మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకు సహకారాలు అందించి ముఖ్య పాత్ర పోషించిన సిఆర్పిఎఫ్ కమాండెంట్ రాజేష్ పాండే. ఓసి రాజా కేసిరికి ఎస్ఐ ధన్యవాదాలు తెలిపారు.

మిల్లెట్ కిసాన్ మేళాకు తరలి వెళ్లిన మధ్య దేవత ఎఫ్ బి ఓ సభ్యులు

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- హైదరాబాదులో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయంలో మూడు నాలుగు రోజుల్లో నిర్వహించే కిసాన్ మేళాకు జి మాడుగుల మధ్య దేవత ఎఫ్ఈఓ ఆదివారం రాత్రి తరలి వెళ్లారు. భారతీయ సిరుధాన్యాల పరిశోధన ఆధ్వర్యంలో ఈ మిల్లెట్ కిసాన్ మేళా జరుగుతుందని శ్రీ మత్స్య దేవత సంగం సభ్యులు తెలిపారు. ఈ మేళాలో శాస్త్రీయ సాగు, జీవ వైవిధ్య పరిరక్షణ. పోషక ఆహార విలువలతో కూడిన సిరి ధాన్యాలు ఉత్పత్తులు. ప్రొఫెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తారని వారు తెలిపారు. ఐ ఐ ఎం ఆర్ ప్రమోట్ చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు ఉత్పత్తిదాల సంఘం లో అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం నుండి శ్రీమత్స్య దేవత ఎఫ్ పి ఓ పాల్గొంటుందని. అలాగే గిరిజన ప్రాంతంలో పండించిన చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలను కూడా ప్రదర్శించడం జరుగుతుందని సంఘం నిర్వాహకులు ఐ సరం హనుమంతురావు. గబ్బాడి చంద్రశేఖర్. అందుకు జి మాడుగుల మండలం నుంచి 40 మంది రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి నెలలో పాల్గొనడానికి బయలుదేరారు.

శర వేగంగా హైస్కూల్ ప్రహరీ నిర్మాణం

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- మండలంలోని కే కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రహరీ గోడ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. పాఠశాల ప్రహరీ కూడా చాలా చోట్ల శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 38.5 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదివారం ఉదయం కే కోటపాడు మాజీ సర్పంచ్ దొకల లక్ష్మీ నరసింహమూర్తి పనులను పరిశీలించారు.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులు తో బాజ్జన్ని కాండలో పిడ్జిన్

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- కే కోటపాడు మండల సమితి బాల వికాస్ విద్యార్థులు కు బొజ్జన్న కొండ వద్ద జరిగే అనకాపల్లి జిల్లా విద్య విభాగం జరిపే ఆధ్యాత్మిక పిక్నిక్ కు మొత్తం 66 మంది బాల, బాలికలు క్రీస్తు పూర్వము బుద్ధి ని శక్తి తో ప్రతిష్ఠించ బడిన ఆధ్యాత్మిక హిస్టరికల్ ప్రదేశం లో పిక్నిక్ అవకాశం కల్పించిన శ్రీ సత్య సాయి బాబా వారికి ముందుగా అనంత కోటి ప్రణామములు అరిపిస్తున్నామని కింతాడ కోటపాడు బాబా సమితి అధ్యక్షులు బండారు నారాయణమూర్తి స్థానికు విలేకరులకు తెలిపారు.

OMNI Hospitals
giggles by OMNI RK
WOMEN & CHILDREN'S HOSPITAL

Expert Consultation
Dr. Lagudu Venkatesh
Consultant General Physician
Dr. Subramanyam S.S. Penneru
Sr. Consultant Interventional Cardiologist & Endovascular Interventionist
Dr. B Mohan Kalyan Phaniteja
Consultant Orthopedics and Joint Replacement Surgeon with Robotic Experience

Call Center 888 0101 000 0891 6916 916
info.vizag@omnihospitals.in www.omnihospital.in/vizag/
Waltair Main Road, Ramnagar, Opp Lions Club, Visakhapatnam - 530002

Dr. Subramanyam S.S. Penneru
MBBS, MD, DM (NIMS) Gold Medalist
(Nizam's Institute Of Medical Sciences)
Sr. Consultant Interventional Cardiologist & Endovascular Interventionist

+91 99492 95904 | dr.pss99@gmail.com | +91 95539 49792
OMNI giggles OMNI RK Hospitals, WOMEN & CHILDREN'S HOSPITAL

Morning 9 AM to 5 PM OMNI Hospital
Evening 7 PM to 8 PM Apoorva Hospital, Seethammpeta

Dr. Teja's Ortho Clinic
DR. తేజ ఆర్థో క్లినిక్

Dr. PHANI TEJA B.M.K
MBBS, DNB (ORTHO), FIJR
Consultant orthopedician
Joint Replacement Surgeon ,Arthroscopic Surgeon,
Specialist in treating all trauma cases
Pain management specialist

SPECIALIST IN TREATING
Joint pains
Back pain
Neck Pain
Hip pain
Fractures
Injuries
Osteoporosis
Rheumatoid arthritis
Arthritis
Injections for all types of pain relief

ఈ కింది వాటిలో నిపుణులు
కీళ్ళ నొప్పి
కీళ్ళ వాతము
భుజాల నొప్పులు
కండరాల నొప్పులు
నడుము నొప్పి
ఇన్జెక్షన్
వెన్నెముక సమస్యల స్పెషలిస్ట్
ప్రాక్చర్లునొప్పి నివారణ ఇంజెక్షన్ లు చేయబడును
తొంటి మరియు మోకాలు అరుగుదల ఆపరేషన్లు

the vizag orthopedician
@thevizagorthopedician
THE VIZAG ORTHOPEDICIAN
Share your videos with friends, family, and the world
FOR APPOINTMENTS : https://www.facebook.com/profile.php?id=100090942564371

Contact Info
80748 84630
drtejaortho@gmail.com
Dr.Teja's Ortho Clinic
Shankaramatam Road, Beside Ramalingeshwara Temple , Vizag

సంప్రదించాల్సిన చిరునామా
80748 84630
drtejaortho@gmail.com
Dr. తేజ ఆర్థో క్లినిక్
రామలింగేశ్వర స్వామి ఆలయం పక్కన శంకర మఠం రోడ్, వైజాగ్
8074884630

విశాఖ సమాచారమ్
మంగళవారం 4-3-2025

అక్రమ మార్గంలో దత్తత వద్దు

అమ్మా, నాన్న అనే పిలుపు కోసం తపన.. తల్లినయ్యానంటూ చెప్పాలనే కోరిక.. తండ్రిగా బిడ్డ చేలుపట్టి నడిపించాలనే తహతహ కొందరు దంపతులను అక్రమ మార్గంలో నడిచేలా చేస్తున్నాయి. ఎన్ని మందులు వాడినా, చికిత్సలు చేయించుకున్నా వేధిస్తున్న సంతానలేమి సమస్యలు, వివాహమై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కలగకపోవడంతో సమాజంలో చిన్నచూపు, చట్టబద్ధంగా పిల్లల దత్తతకు ఏళ్ల కాలం పాటు పట్టే సమయం వెరసి.. దళారుల మాటలు నమ్మేలా చేస్తున్నాయి. విద్యావంతులు, గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వారు సైతం అక్రమ మార్గంలో పిల్లలను అక్కున చేర్చుకుంటున్నారు. పిల్లలు లేని దంపతులకు నవజాత శిశువులను విక్రయిస్తూ పట్టుబడుతున్న సంఘటనలు అక్కడక్కడా వెలుగుచూస్తూనే ఉన్నాయి. అక్రమంగా పిల్లలను విక్రయించే నేరస్తులపైనే కాదు శిశువులను కొనుగోలు చేసిన బాధిత తల్లిదండ్రులూ శిక్షార్హులే. కావునా చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవడమే సరైన మార్గం

పిల్లలను చట్టబద్ధంగా దత్తత ఇవ్వడానికి జాతీయ స్థాయిలో 'కేంద్రీయ దత్తత వనరుల ఏజెన్సీ' (కారా) పని చేస్తోంది. ఈ ఏజెన్సీ కింద రాష్ట్ర దత్తత వనరుల ఏజెన్సీలు పని చేస్తాయి. అసహాయ పరిస్థితులు, ఆర్థిక భారంతో తల్లిదండ్రులు వదిలేసిన, అప్పగించిన పిల్లలను శిశు సంక్షేమశాఖ అధికారులు చేరదీస్తారు. వీరినే దత్తత ఇస్తారు. ఈ మేరకు రాష్ట్రస్థాయిలో శిశువిహార్, జిల్లా స్థాయిలో శిశు గృహాలు ఉన్నాయి. వీటిల్లో ఆరేళ్లలోపు చిన్నారులకు మాత్రమే సంరక్షణ ఉంటుంది. ఆరేళ్లు దాటితే శిశుగృహాల నుంచి బాలసదన్‌కు పంపించి చదువు నేర్పిస్తారు. చిన్నారుల దత్తత కోసం నమోదు చేసుకున్నాక వచ్చిన సీనియారిటీ, పిల్లల వయసు, ఆడ, మగ, ఆరోగ్యం తదితరాలన్నీ పరిగణనలోకి తీసుకుంటే దత్తతకు కనీసం ఏడాది నుంచి మూడేళ్ల సమయం పడుతుంది.

ఇలాంటి చిన్నారులే కాదు బంధువుల పిల్లలను దత్తత తీసుకోవాలన్నా 'కారా' ద్వారా అనుమతి పొందాల్సిందే. దంపతుల వయసు, వైవాహిక బంధం ఆధారంగా చిన్నారులను దత్తత ఇస్తారు. కనీసం రెండేళ్ల పాటు ఎలాంటి గొడవలు లేకుండా సాఫీగా జీవిస్తున్న వారే అర్హులు. సింగిల్ పేరెంట్ అయితే మహిళ మాత్రమే దత్తత తీసుకునేందుకు అర్హురాలు. పురుషులు దత్తత తీసుకోవడానికి చట్టం అనుమతించదు. కేరింగ్ పార్టల్స్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న దంపతులు కుటుంబ పరిస్థితులు, తనిఖీ చేసిన అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం (డీసీపీయూ) నివేదిక అందిస్తుంది. అనంతరం 'కారా' ప్రాథమిక అనుమతి లేఖను ఇస్తుంది. అప్పుడు డీసీపీయూ వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఈ వివరాలన్నీ పరిశీలించాక జిల్లా కలెక్టరు దత్తత ఆదేశాలు జారీచేస్తారు.

పంచాంగం

మంగళవారం 4-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. పంచమి రా. 3.17
నక్షత్రం : భరణి ప. 02.38
వర్జం : మ. 1.21 ల 2.49

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫొటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్
vspnews4@gmail.com
వాట్సప్ నంబర్ : 9100986585.

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్‌ను దాఖలు చేసింది. ప్రమాదం జరిగి పది రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.

తెలంగాణ ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

ఇరవై నాలుగు గంటలు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సహాయక చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని కోర్టుకు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు పిల్‌పై విచారణను ముగించింది.

సుందర ప్రశాంత కిర్గిస్తాన్

ఢిల్లీ, (విశాఖ సమాచారమ్):- ఢిల్లీలో ఏరో నామాడ్ వారి విమానమెక్కి కిర్గిజ్ రాజధాని బిష్కెక్ పయనమయ్యాం. మా మిత్ర బృందంలో మొత్తం పది మందిమి ఉన్నాం. కొందరికి ఇదే తొలి విదేశీ ప్రయాణం కూడా. ఉత్సాహం ఉరకలు వేస్తున్నా, మూడు గంటలు ప్రయాణించాలా అనుకుంటూ నిట్టూర్పులు విడుస్తున్న సమయంలో మబ్బుల మధ్య మంచు పర్వతాలు మెరుస్తూ కనిపించాయి. అలా రెండు గంటల పాటు కళ్ళు తిప్పనీయని అందంతో మెరిసిపోతున్న తియాన్ షాన్ పర్వతాల మీదుగా ప్రయాణించాక కిర్గిస్తాన్ లోకి ప్రవేశించింది మా విమానం. మనాస్ అంతర్జాతీయ విమానాశ్రయం లో మేము అడుగు పెట్టేప్పటికి సాయం సంధ్య అవుతోంది. మంచు దూది పింజల్లా కురుస్తూ స్వాగతం పలికింది. మా బృందంలో అత్యధికులకు హిమపాతాన్ని చూడడం అదే ప్రథమం. అలా ఈ చలికాలపు చివర హిమపాతాన్ని దర్శించే అవకాశం కలిగింది. చలికి వణుకుతూ విమానాశ్రయం లోనికి పరిగెత్తాము. లగేజ్ రాగానే మా కోసం ఎదురు చూస్తున్న వాహనం లోకి ఎక్కాం. ఆ వాహనం మన మెటాడోర్ వాన్ లాగానే ఇంకాస్త పెద్దగా ఉంది. వాటిని మక్రూత్క అంటారు. బిష్కెక్ నగరానికి వెళ్ళే దారి పొడుగునా మంచుకొండలు, ఎటు చూసినా నేలంతా దూది పరిచినట్టు మంచు కప్పేసి కనిపించాయి.

కిర్గిస్తాన్ మధ్య ఆసియాలోని ఓ చిన్న దేశం. చారిత్రాత్మక రచనా మార్గమైన 'సిల్క్ రూట్ లో ఈ దేశం ఉంది. సిల్క్ రూట్ లో భాగంగా ఉన్న ప్రాంతాలను 'యునెస్కో' వారసత్వ సంపదగా గుర్తించింది. కిర్గిస్తాన్ లో ఎక్కడ చూసినా కొండలే కనిపిస్తాయి. అవన్నీ తియాన్ షాన్ శ్రేణికి చెందినవే. కొంత భాగం పామీర్ శ్రేణి కూడా ఉందంటారు. తజకిస్తాన్,ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, చైనా దేశాలు సరిహద్దులుగా ఉన్న ఈ దేశంలో ఆరు నెలలు చలి కాలం, మిగతా ఆరు నెలలు వేసవి కాలం. వేసవి కాలం లోనే ఇక్కడ వ్యవసాయం సాగుతుంది. పండ్లు, కూరగాయలు, మొక్కజొన్న ఎక్కువగా పండిస్తారు. పశుపోషణ ముఖ్యంగా ఆవులు,గొర్రెలు, మేకల పెంపకం ఎక్కువ. కిర్గిస్తాన్ లో మేమున్న ఆరు రోజుల్లో బిష్కెక్ నగర పరిసరాలనూ, నగరానికి 250 కి.మీ.ల దూరంలోని ఇసికుల్ సరస్సునీ సందర్శించాము. దేశం మొత్తం జనాభా డెబ్బై లక్షలకు మించదు. అందులో మూడో వంతుకు పైగా బిష్కెక్ నగరంలోనే ఉంటారు. కిర్గిజ్ ప్రజలు నెమ్మదస్తులు. మనలా గట్టిగా మాట్లాడటం అనేది ఎక్కడా చూడలేదు. శబ్దం వారికి పడదులా ఉంది.. మనవాళ్ళెవరైనా గట్టిగా మాట్లాడినా విసుగ్గా చూడటం కనిపించింది.

మౌలిక సదుపాయాలు భేష్

బిష్కెక్ నగరం పరిశుభ్రంగా, విశాలమైన రోడ్లు, రోడ్ల పక్కన పెద్ద పార్కులతో చాలా అందంగా ఉంది. నిరంతరం మంచు కురుస్తూ చిత్తడిగా ఉండే ప్రాంతమైనా రహదారులు బానే ఉన్నాయి. ప్రజలంతా ఆరోగ్యంగా కనిపించారు. ఈ దేశంలో విద్య, వైద్యం ఉచితం. పిల్లలంతా పదకొండు లేదా పన్నెండు తరగతి వరకు ఉచితంగా చదువుకోవచ్చు.కిర్గిజ్,రష్యన్ భాషలు తప్పనిసరి. ఇప్పుడిప్పుడే కిర్గిజ్ భాషలోలో పూర్తిస్థాయి బోధన జరుగుతోంది. పాఠశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఎక్కువ. ఇంగ్లిష్ మీడియంలో చదివించాలనుకునే వారు ప్రైవేటు పాఠశాలలకు పంపుతారు. వాటి సంఖ్య చాలా తక్కువ, ఫీజు చాలా ఎక్కువ.

విస్తీర్ణం, జనాభా రీత్యా చిన్న దేశమైనా మౌలిక సదుపాయాలన్నీ బాగున్నాయి. ఆసుపత్రులు అత్యాధునికంగా ఉన్నాయి. అన్ని విభాగాలు ఒకే చోట కాకుండా వేరు వేరు విభాగాలకు వేరు వేరు ఆసుపత్రులు ఉన్నాయి.

మహిళలకు అత్యంత సురక్షితం

దేశ జనాభాలో అత్యధికులు ముస్లింలు. చాలా అందంగా కట్టిన మసీదులు కనిపించాయి.ఇతర మతాల వారూ ఉన్నారు.

మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు. ఏ సమయంలో ఎక్కడికి వెళ్లాలి వచ్చినా వారు భయపడాల్సిన పనిలేదు. ఎవరినీ తోడు తీసుకు వెళ్లాల్సిన అవసరం లేదని కిర్గిజ్ లో చదువుతున్న భారతీయ విద్యార్థులు చెప్పారు. జీరో క్రైమ్ దేశమని, గత పదేళ్లలో నేరాలకు సంబంధించిన ఒక్క వార్త కూడా వినలేదని ఉద్యోగ రీత్యా చాలాకాలంగా ఆ దేశంలో ఉంటున్న వారు చెప్పారు.

మూలాలని మరిచిపోలేదు

కిర్గిస్తాన్ సంచార జాతుల సముదాయం. మధ్య సైబీరియా నుంచి వలస వచ్చినందున అంతా మంగోలాయిడ్ ముఖకవళికలతో ఉంటారు.

తుర్కులు, మొగలులతో సహా ఎంతో మంది

దురాక్రమణలకు గురైన ఈ ప్రాంతం పంతొమ్మిదవ శతాబ్దంలో రష్యా సామ్రాజ్యంలో భాగమయ్యింది. సోవియెట్ యూనియన్ ఆవిర్భావం తర్వాత కిర్గిజియా రిపబ్లిక్ గా ఉంది. 1991లో సోవియెట్ నుండి విడివడి స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఇన్ని చారిత్రక పరిణామాల్లో కూడా కిర్గిజ్ ప్రజలు తమ మూలాలని, వారసత్వాన్ని మరువలేదు, కోల్పోలేదు. రెండు వేల యేళ్ళ క్రితం ఆ ప్రాంతంలోని తెగలన్నింటినీ ఏకం చేసిన మనాస్ నే హీరోగా నేటికీ భావిస్తారు. ఆయన గురించి రాసిన పది లక్షల పదాలతో కూడిన మనాస్ కావ్యం గిన్నిస్ బుక్ రికార్డులకెక్కింది. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది. బిష్కెక్ నగరంలో ప్రధాన కూడలిలో మనాస్ విగ్రహం ఉంది. ఆ కూడలిలో జాతీయ ఉత్సవాలను జరుపుకుంటూ ఉంటారు. మేమక్కడ ఉండగా వారి నూతన సంవత్సర ప్రారంభమైన నూరోజ్ కోసం ఆ కూడలిలో సాంస్కృతిక కార్యక్రమాల సన్నాహాలు జరుగుతున్నాయి. మనాస్ విగ్రహం సమీపంలోనే కిర్గిజ్ పార్లమెంట్ భవనం కూడా ఉంది. అలాగే కిర్గిజ్ జాతీయ పతాకం కూడా వారి మూలాలను ప్రతిబింబిస్తోంది. చక్కని అరుణ వర్ణం మధ్యలో పసుపు పచ్చని సూర్యుడు, సూర్యుని మధ్యలో సంచార జీవనానికి ప్రతీక అయిన యోర్త(సంచార గృహం లాంటిది) చిత్రం. ఆ జెండా అందాన్ని చూసి తీరాల్సిందే. అలాగే ప్రతి సెప్టెంబర్లో నొమాడిక్ గేమ్స్ ని కూడా కిర్గిస్తాన్ నిర్వహిస్తోంది. 2014లో కిర్గిజ్ ప్రారంభించిన ఈ క్రీడలకు ఇప్పుడెంతో ప్రాధాన్యం ఏర్పడింది. చాలా సంచార జాతుల ప్రజలు ఇందులో పాల్గొంటారు. ఇప్పటికీ 'యోర్త' లలో నివసించేవారు ఎక్కువ సంఖ్య లోనే ఉన్నారు.

భారతీయ పేర్లు

కిర్గిస్తాన్ కు భారత్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పట వరకు ప్రధానులైన ఉన్నవారంతా ఈ దేశాన్ని సందర్శించారు. బిష్కెక్ లో ఒక ప్రధాన రహదారికి మన జాతిపిత గాంధీజీ పేరు పెట్టారు. మన తొలి ప్రధాని నెహ్రూ తన కుమార్తె ఇందిరా సహా కిర్గిజ్ లో పర్యటించారు. ఆ సమయంలో పుట్టిన చాలామంది ఆడపిల్లలకు ఇందిర పేరు పెట్టుకున్నారని కిర్గిజ్ మెడికల్ అకాడమీ రెక్టార్ ఇందిర తెలిపారు. కుమార్, దినేష్ వంట పేర్లు కూడా వినిపించాయి. బాలీవుడ్ ప్రభావం కూడా ఎక్కువే.

మేము కిర్గిస్తాన్ వెళ్ళింది చలికాలపు చివర రోజులు, వసంత ఆగమన వేళ కావడంతో అటు హిమపాతాన్నీ, ఇటు

కిర్గిస్తాన్ మంచు పర్వతాల్లో వ్యాసకర్త మంజరి

మంచు కరిగి పచ్చదనం బయటపడే ప్రకృతి వైచిత్రిని కొంతవరకు చూడగలిగాం. ఏప్రిల్ నుంచి కొండలపై మంచు కరిగి రకరకాల పూలతో నిండి రంగులు మారుతూ కనిపిస్తాయనీ అదెంతో కన్నుల పండుగగా ఉంటుందని అక్కడ వైద్య విద్య అభ్యసిస్తున్న తెలుగు విద్యార్థులు చెప్పారు. రహదారుల పొడవునా ఉన్న రకరకాల వృక్షాలు ఇప్పుడు మోడు వారినట్టు కనిపిస్తున్నా వసంత ఆగమనంతో చిగురించి భలే అందంగా ఉంటాయని, యాపిల్, చెర్రి చెట్లు ఎటు చూసినా కనిపిస్తాయని, పండ్లు కోసుకుని తిన్నా యెవరూ ఏమనరని తెలిపారు.

జిగేలుమనిపించే ఇసికుల్ సరస్సు

బిష్కెక్ నగరానికి దాదాపు 250 కి.మీ.ల దూరంలో ఇసికుల్ అనే ఉప్పు నీటి సరస్సు ఉంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉప్పునీటి సరస్సు ఇది. తెల్లవారుజామునే మంచు తెరల మధ్య బిష్కెక్ నుండి బయల్దేరి వెళ్ళిన మాకు సరస్సు అందం కళ్ళు మిరిమిట్లు గొలిపింది. మంచు కొండల నేపథ్యంలో గాఢ నీలి వర్ణంలో మెరిసిపోతున్న ఇసికుల్ అందాన్ని చూసి తీరాల్సిందే తప్ప మాటల్లో వర్ణించలేం. 6236 చ.కి.మీ.ల విస్తీర్ణం, 1828.కి.మీ.ల పొడవు ఉండే ఈ సరస్సు లోతు 278.4మీటర్లు. ఇంత పెద్దగా ఇది సరస్సా లేక సముద్రమా అని అనుమానం కలిగేలా ఉంది. సరస్సులో పడవ ప్రయాణం మరువలేని అనుభవం. శీతాకాలంలో దేశమంతా ఉన్న సరస్సులూ, నదులూ, జలపాతాలు గడ్డ కట్టినా ఈ సరస్సు మాత్రం గడ్డ కట్టదు. ఇందులోని నీటిలో లవణాల సాంద్రత ఎక్కువగా ఉండటమే అందుకు కారణం. ఈ సరస్సుకి మంచి బీచ్ కూడా ఉంది. ఈ బీచ్ లోనే ఏటా నొమాడిక్ గేమ్స్ నిర్వహిస్తారు. సరస్సుకు అతి దగ్గరలోనే ఐఎస్ హెచ్‌ఎం కళాశాల శాఖ ఉంది. అక్కడ తెలుగు విద్యార్థులు చాలా మంది ఉన్నారు. ఇంత చక్కటి చోట చదువుకునే అవకాశం లభించడం తమకెంతో అదృష్టం అని వారు చెప్పారు. సరస్సునే చూశాక మాకూ ఆ అభిప్రాయమే కలిగింది.

కిర్గిస్తాన్ లో వివిధ రకాల 'డ్రైఫ్రూట్స్' లభిస్తాయి. ముఖ్యంగా వాల్నట్స్ బాగా చౌక. మామూలుగా మనం చూసే గుండ్రంగా గోధుమ రంగులో ఉండేవి కాక తెల్లగా కోడిగుడ్డు ఆకారంలో ఉన్నవి కనిపించాయి.

వీటిని, హేజిల్ నైట్స్ ను చాక్లెట్ ద్రావణం లో ఉడికించి ఎండబెట్టి అమ్మినవి అద్భుతమైన రుచిగా ఉన్నాయి. హౌస్ బజార్ గా పిలిచే పెద్ద స్థానిక మార్కెట్ లో ఒకవైపు అంతా డ్రైఫ్రూట్సే. ఈ దేశ ఎగుమతుల్లో వీటి భాగం ఎక్కువే. హౌస్ బజార్ లో అలిచినవి ఇంటూ లేదు. బంగారు ఆభరణాల నుండి బట్టల దాకా.. వేటికవే వేర్వేరు విభాగాలుగా ఉన్నాయి.

కిర్గిజ్ లో ప్రపంచంలో తయారయ్యే అన్నిరకాల కార్లు కనిపించాయి. అయితే ఆవన్నీ సెకండ్ హ్యాండ్ వే. బిష్కెక్ శివార్లలో ఇరవై ఎకరాల్లో సెకండ్ హ్యాండ్ మార్కెట్ ఉంది.

కిర్గిస్థాన్లో ఇంకా చూడవలసినవి చాలా వున్నా సమయాభావం వల్ల కొన్నే చూసాం. అవన్నీ కూడా మా మనసులపై చెరగని ముద్ర వేశాయి. మరోసారి మరో రుతువులో సందర్శించాలి అనుకుంటూ కిర్గిజ్ కు 'దస్విదానియా' (గుడ్ బై) చెప్పాం.

- మంజరి కడియాల, సీనియర్ జర్నలిస్ట్

ఈజీగా ఇంటర్నేషనల్ జర్నీ

● సత్వలితాలిస్తున్న ఫాస్ట్‌ట్రాక్ ఇమిగ్రేషన్ ● క్యూలో పడిగాపులు లేకుండా చెక్ ఇన్ ● తరచూ విదేశాలకు వెళ్లబచ్చేవారి కోసం ప్రారంభం ● వీలుకోసం ప్రత్యేకంగా ఈ-గేట్‌ల ఏర్పాటు

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- విమానం మిస్సవుతుందనే భయం లేదు. నిశ్చింతగా బయలుదేరవచ్చు. గంటల తరబడి క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సిన అవసరం లేదు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఇమిగ్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫాస్ట్ ట్రాక్ ఇమిగ్రేషన్ - ట్రస్టెడ్ ట్రావెలర్ (ప్రోగ్రామ్ (ఎఫ్‌టిఐ-టీటీపీ) హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సత్ఫలితాలిస్తోంది. ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా విదేశాలకు క్రమం తప్పకుండా ప్రయాణించేవారికి ఇది ఎంతో ఉపయోగపడుతోంది. సాధారణ ఇమిగ్రేషన్ క్యూలైన్‌లకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఫాస్ట్‌ట్రాక్ ఇమిగ్రేషన్ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా ప్రవేశ, నిష్క్రమణ ఈ-గేట్‌లను ఏర్పాటు చేశారు.

నమ్మకమైన ప్రయాణికుల కోసమే..

హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ సుమారు 70 వేల మందికి పైగా డొమెస్టిక్ (దేశీయ), ఇంటర్నేషనల్ (అంతర్జాతీయ) ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. వీరిలో 10 వేల మందికి పైగా విదేశాలకు వెళ్లి వచ్చేవారు ఉన్నారు. వీరిలో తరచూ ప్రయాణించేవారికి ఈ ఫాస్ట్‌ట్రాక్ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంది. టూరిస్టులు, రెండుమూడేళ్లకోసారి విదేశీ ప్రయాణం చేసేవాళ్లు ఈ సేవలను వినియోగించుకోలేరని, తరచూ రాకపోకలు సాగించే నమ్మకమైన ప్రయాణికుల కోసమే దీనిని అందుబాటులోకి తెచ్చామని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారి ఒకరు తెలిపారు.

'ఇది భారతీయ పాస్ట్‌పోర్ట్‌లు, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసిఐ) కార్డులు కలిగిన వాళ్ల కోసం ప్రవేశపెట్టిన సాంకేతిక వ్యవస్థ. ఇమిగ్రేషన్ చెక్ కోసం క్యూలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను ముగించి రాకపోకలు సాగించవచ్చు'అని ఆయన చెప్పారు.

ఇప్పటివరకు 500 మందికి పైగా ఎఫ్‌టీఐ-టీటీపీలో వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. రోజూ 10 - 15 మంది వరకు ఈ సేవలను వినియోగించుకుంటున్నారని, రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వీరికోసం ప్రత్యేకంగా 8 గేట్లను వినియోగిస్తున్నామని తెలిపారు.

దరఖాస్తు ఇలా..

ఫాస్ట్‌ట్రాక్ ఇమిగ్రేషన్ వ్యవస్థను ఉపయోగించుకోవాలంటే www.ftittp.mha.gov.in వెబ్‌సైట్‌లో ప్రయాణికులు తమ వివరాలు నమోదు చేసుకోవాలి. పాస్‌పోర్ట్ కనీసం 6 నెలల చెల్లుబాటును కలిగి ఉండాలి. దరఖాస్తు సమయంలోనే పాస్‌పోర్టును అప్‌లోడ్ చేసి, ఇతర అన్ని వివరాలు నమోదు చేయాలి. భద్రతాపరమైన తనిఖీల అనంతరం ఎఫ్‌టీఐ%-%టీటీపీ రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఈ సమాచారాన్ని ఇమిగ్రేషన్ బ్యూరో పరిశీలించి ఆమోదిస్తే, ఆ సమాచారం ప్రయాణికుల మొబైల్ ఫోన్‌కు ఎస్సెమ్మెస్ రూపంలో వస్తుంది. ఈ మెయిల్‌కు కూడా సందేశం వస్తుంది. వేలిముద్రలు, ఫొటో వంటి బయోమెట్రిక్ వివరాలను నమోదు చేసేందుకు ఎయిర్‌పోర్టులోని ప్రత్యేక కౌంటర్లలో సంప్రదించవలసిన ఉంటుందని అధికారులు తెలిపారు.

సేవలు ఇలా..

ఫాస్ట్‌ట్రాక్ ఇమిగ్రేషన్ సదుపాయం కలిగిన ప్రయాణికులు వీసా తనిఖీ పూర్తయిన తరువాత బోర్డింగ్ పాస్ కోసం రిజర్వ్డ్ ప్యాసింజర్ చెక్-ఇన్ కౌంటర్‌లో సంప్రదించాలి.



బోర్డింగ్ పాస్ తీసుకున్న తరువాత ఇమిగ్రేషన్ కోసం విరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ-గేట్‌ల వద్దకు వెళ్లాలి.

మొదటి గేట్ వద్ద పాస్‌పోర్ట్, బోర్డింగ్ పాస్ స్కానింగ్ పూర్తవుతుంది. దీంతో రెండో ఈ-గేట్‌కు అనుమతి లభిస్తుంది.

రెండో ఈ-గేట్ వద్ద ప్రయాణికుడి ముఖాన్ని స్కాన్ చేస్తారు. ధ్రువీకరణ అనంతరం ఇమిగ్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.

ప్రయోజనాలు ఇవీ..

సాధారణ ఇమిగ్రేషన్ ప్రక్రియలో వివిధ దేశాలకు వెళ్లే ప్రయాణికులంతా ఒకే క్యూలైన్‌లో వెళ్లవలసి ఉంటుంది. అందువల్ల ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కోసారి అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటే గంటకు పైగా పడిగాపులు తప్పవు.

అంతర్జాతీయ ప్రయాణికులు విమానం బయలుదేరడానికి 3 గంటల ముందే ఎయిర్‌పోర్టుకు చేరుకోవాలి. ఆ తరువాత సంబంధిత ఎయిర్‌లైన్స్‌లో క్యూలో వేచి ఉండి బోర్డింగ్ పాస్ తీసుకోవాలి. అదే సమయంలో లగేజ్ చెక్ - ఇన్ ఉంటుంది. ఆ తరువాత వరుసగా భద్రతా తనిఖీలు, ఇమిగ్రేషన్ లైన్‌లలోకి వెళ్లాలి. ఈ ప్రక్రియ పూర్తవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఎఫ్‌టీఐ టీటీపీ వ్యవస్థలో ముందే వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సాధారణ భద్రతా తనిఖీల అనంతరం నేరుగా ఈ- గేట్ ద్వారా ఇమిగ్రేషన్ పూర్తి చేసుకొని వెళ్లవచ్చు. డిజియాత్ర మొబైల్ యాప్ ఉన్న ప్రయాణికులు బోర్డింగ్‌పాస్‌ను ఆన్‌లైన్‌లోనే పొందవచ్చు.

నీటి నిల్వ గుంతల నిర్మాణానికి రైతులు ముందుకు రావాలి

ఉపాధి హామీ ఎపిఓ వరహాల బాబు

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- రైతులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చే నీటి నిల్వ గుంతల నిర్మాణానికి రైతులు ముందుకు రావాలని ఉపాధి హామీ ఏపీవో ఎస్. వరహాల బాబు కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నీటి నిల్వ చేసే గుంతల ద్వారా రైతులకు ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రెండు సెంట్లు భూమిలో ఈ గుంత రెండు మీటర్ల లోతు తవ్వి నీటిని నిల్వ చేసుకుంటే ఆ భూమి చుట్టూ కాయగూరలు వివిధ రకాల మొక్కలు పెంపకానికి నిల్వ ఉన్న నీరు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.50 వేలు వరకు భరిస్తుందని అలాగే అంతకన్నా పెద్ద నీటి నిల్వ గుంతలు తవ్వడానికి 10 సెంట్లు వరకు తవ్వితే చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీనికి ప్రభుత్వం రూ.2 లక్షల మేర అందిస్తుందన్నారు. బాబు కార్డు కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో వరహాల బాబు కోరారు.

వీరభద్రపేట గ్రామానికి రోడ్డు వేయరూ !

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- దేవరాపల్లి, చింతలపూడి పంచాయతీ చివారు వీరభద్రపేట గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసి గిరిజనులు మోకాళ్ళపై కూర్చొని చేతులు ఎత్తి దండం పెట్టి పవన్ కల్యాణ్ బాబు మా గ్రామానికి రోడ్డు వేయాలని వినూత్న రీతిలో ఆదివాసి గిరిజనులు సోమవారం నాడు అందోళన చేసారు ఏరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మద్దతు తెలిపి మాట్లాడారు, గతంలో ఇదే ఈ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు రోడ్డు సౌకర్యం లేక మేరు గైన వైద్యం అందక వారం రోజులు వ్యవధిలో గమ్మేల ప్రవీణ్,సూకురి చిన్నారి గమ్మేల కావ్య, ముగ్గురు చిన్నారులు మృతి చెందారని తెలిపారు,వీర భద్రంపేట జంక్షన్ నుండి చింతలపూడి మెయిన్ రోడ్డుకు కిలోమీటరు దూరం, కనీషం గ్రావేల్ రోడ్డు అయిన వెయ్యాలని గిరిజనులు మోర పెట్టుకున్న పట్టించుకొన నాదుడె లేరని తెలిపారు. గత సంవత్సరం 9 వ నెలలో బురదలో కూర్చొని రోడ్డు వేయాలని గిరిజనులు నిరశన తెలిపారని దీంతో అదికారులు హుటాహుటిన గ్రామాన్ని సందర్శించి సి ని రోడ్లు కు ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపినట్లు తెలియ జేసారని తెలిపారు. కానీ ఆ నాటి నుంచి నేటికీ అతి గతి లే. ఈరోడ్డు సౌకర్యం కల్పిస్తే అనంతగిరి మండలం లోని సోలుబోంగు వలసల గురు పాటి గరువు గ్రామాల్లో గిరిజనులు కష్టాలు తీరుతయని తెలిపారు,ముసలి వారు చిన్న పిల్లలు నిత్యావసర వస్తువులు నరుకులు పాలకు వెళ్ళడానికి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు, స్వాతంత్రరం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్న గిరి జనులు బ్రతుకుల్లో మార్పు మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల,సమయంలో ఓట్లు దండు కుంటున్న పాలకులు,మిగిలిన రోజుల్లో వారి చావుకు వారిని వదిలే స్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల ప్రాణాలు అంటే పాలకులకు లెక్కలేదని అడవిలో జంతువులు కన్నా అధ్వాన్నంగా చూస్తున్నారని తెలిపారు.మండల కేంద్రానికి కేవలం 8 కిలో మీటర్ల దూరం లోని ఉన్న గిరిజన గ్రామానికి సైతం డోలి మొతలు మరణమృదంగాలు తప్పడం లెదన్నారు గిరిజన ప్రాంతంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యాటించి ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని చేప్పారని తెలిపారు, వర్షం వస్తే డోలికట్టి గ్రామంలోకి తీసుకు వెళు న్నారంటే గిరిజనులు దుస్థితి, ఎపరిస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు,

ఇంతటి దౌర్భుప పరిస్థితిలో గిరిజనులు మగ్గి పోతున్నారని తెలిపారు,కూటమి ప్రభుత్వం మాత్రం డోలిమోతలు ఉండ కూడదని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్న మాటలు కోటలు దాటుతున్న చేతల్లో చూపించడం లేదన్నారు వెంటనే వీరబద్రిపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ గారు స్వాయన గిరిజన గ్రామాన్ని సందర్శించి గిరిజన గ్రామానికి లింక్ రోడ్డు సౌకర్యాలు కల్పించాలని గిరిజనులకు మేరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో జె ఈశ్వరావు తామర్ల కుమార్ బచ్చల రమణ గమ్మేల క్రిను దిప్పల దేముడు గమ్మేల సింహాచలం గమ్మేల రాజు,గమ్మేల దేముడు కాకర గంగరాజు తో పాటు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో రెల్లిల వాటా శాతాన్ని పెంచాలి

రెల్లి మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి ఆదిసురేంద్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- గుంటూరు నగరంలో రెల్లి మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి ఆదిసురేంద్ర అధ్వర్యంలో సామి ఉదయ్ కుమార్ అధ్యక్షతన గుంటూరు - 2 శాసనసభ్యురాలు గల్లా మాధవి ని, ప్రతిపాడు ఎమ్మెల్యే జి. రామాంజనేయులు ఐఎఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి రెల్లిలు సమస్యల పై వర్గీకరణలో రెల్లిలా వాటా శాతాన్ని పెంచాలని దానికోసం శాసనసభలో రెల్లిల తరపున మాట్లాడాలని కోరడం జరిగింది. దానికి వారు కూడా సానుకూలంగా స్పందించి శాసనసభలో రెల్లిల తరపున మాట్లాడడానికి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన నాయకులు హరి, రెల్లి నాయకులు సామి ఉదయ్, ఆర్ఎపిఎస్ నాయకులు ధనాల రాఘవేంద్ర, ముత్యాల పైడిరాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ సెంటర్ ప్రారంభించిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కృష్ణ బజార్ వద్ద నర్సీపట్నం బ్లడ్ సెంటరును కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నర్సీపట్నంలోని బ్లడ్ సెంటర్ లేకపోవడంతో గతంలో విశాఖపట్నం, తుని, అనకాపల్లి మరియు దూర ప్రాంతాలకు వెళ్లి రక్తం తెచ్చుకోవాల్సి వచ్చేది. నేడు బ్లడ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో నర్సీపట్నంలోని రక్తం కావాల్సినవారు ఈ సెంటర్ ను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరు ప్రాణాన్ని కాపాడవలసిన అవశ్యకత ఉందని అన్నారు. నర్సీపట్నం బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసిన గుప్తాను, చిన్నా ను ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర బడ్జెట్లో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం

అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్ కీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న. జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం బడ్జెట్ కేటాయింపులపై జరిగిన సమావేశంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్ కి) మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు, రైతన్నలకు అండగా, సుపరిపాలనకు నిలువుటద్దంలా 2025 -26 బడ్జెట్టు తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వానికి ముందుగా ధన్యవాదములు తెలియజేస్తూ మన ఉత్తరాంధ్రకు ఎంతో విలువనిచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేసిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి, విజనరీ నేత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారథ్యంలోపాలవరం ఎడమ కాలువకు 1700 కోట్లు కేటాయించడం, సుజల ప్రవంతి 2005 వ సంవత్సరములో మన ప్రియతమ నేత, మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారథ్యంలో ఉత్తరాంధ్ర రైతుల కష్టాలు తీర్చడం కోసం అప్పటి ప్రభుత్వంలో సుజల ప్రవంతి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి నాటి నుండి నేటి వరకు ఎటువంటి నిధులు కేటాయించక మధ్యలో ఆగిపోయిన సుజల ప్రవంతి ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 600 కోట్లు కేటాయించి, ఎనిమిది లక్షల ఎకరాల సాగుకు అనుకూలంగా ఈ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచింది,సామాన్య ప్రజలకు మేలు చేకూర్చే విధంగా విద్య, వైద్యం కొరకు అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా నిలిచిందని రామ్ కి అన్నారు.

ఇటువంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన కూటమి ప్రభుత్వ పెద్దలకు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసి తమ హర్షం వ్యక్తం చేశారు.

తండ్రి చెంతకు త్రిపుర వాసి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- త్రిపురలో నార్త్ త్రిపుర జిల్లాలోని కుమార్ ఘాట్ నివాసి ఐన అరునన్ దేవ్ (30) తల్లి అనారోగ్యంతో చనిపోవడంతో తండ్రి రెండో పెళ్లి చేసుకోవడంతో విభేదించి పిన్ని ఇంటికి వెళ్ళిపోయాడు. ఇంటర్మీడియట్ చదువును మధ్యలోనే ఆపేశాడు. తండ్రి ఎంత నచ్చజెప్పినా వినకుండా మనోవేదనతో ఇంటి నుంచి పారిపోయాడు. ఏయూటీడి సిబ్బంది అరునన్ ను నవంబర్ 2024 లో పట్టుకుని, షెల్టర్లో పెట్టి అందించిన సేవలకు తిరిగి మామూలు మనిషిగా మారాడు. వైజాగ్ నుంచి నేరుగా త్రిపుర తీసుకుని వెళ్లి తండ్రికి అప్పగించడంతో 18 నెలల తరువాత కొడుకును చూసి సంతోషం వ్యక్తం చేశాడు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

నక్కపల్లి (విశాఖ సమాచారమ్):- నక్కపల్లి విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నక్కపల్లి ఎస్ఐ సన్నిబాబు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని నక్కపల్లి పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులు నిర్వర్తిస్తున్న విధులు గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు వాటిని ఏ విధంగా వినియోగించాలో తెలియజేశారు. పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు : ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- నెలవంక కనిపించడంతో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ పవిత్ర అరాధనలకు, ధార్మిక చింతనకు, దైవ భక్తికి, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదరీ, సోదరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని కొనియాడారు.పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి అని సర్వమతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్థనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలని సుంచించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నా ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

చలివేంద్రం ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఎండాకాలం రోడ్డున వెళ్లే ప్రజలకు మంచినీరు అందించి వారి దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జివిఎంసి 27వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ వైర్ పర్సన్ గొలగాని వీరరావు (బుజ్జి) అన్నారు. సీతంపేట రాజేంద్రనగర్ హిందూ ముస్లిం కాలనీ లో దివంగత జాషీర్ బాబు (బాబుల) జ్ఞాపకార్థం హిందూ ముస్లిం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వీరరావు ప్రారంభించి అందరికీ మజ్జిగ, మంచి నీరు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ పెద్దలు, యువత పాల్గొన్నారు.

వ్యవసాయ పంటలు పద్ధతి మార్పు పై శిక్షణ కార్యక్రమం

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- మండలంలోని కొంతెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం లో మారుటేరు ప్రాంత వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి రైతు పొలాల్లో పంటలు పద్ధతి మార్పుపై ప్రత్యేక పైలట్ ప్రాజెక్ట్ నడుస్తున్న దానిలో భాగంగా రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి సహదేవ రెడ్డి మాట్లాడుతూ రైతాంగం ఈ విశాఖపట్నం జిల్లాలో వరి, చెరకు పంటల స్థానే మొక్కజొన్న పంట, అపరాలు అదేవిధంగా పండ్ల తోటల్లో ఉలవలు వేయడం వల్ల మంచి ప్రత్యేకమైన దిగుబడులు, ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. అదే విధంగా మారుతున్న వ్యవసాయ అదే విధంగా వాతావరణ మార్పులు దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో జిల్లాలో ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయ విధానాలు పద్ధతులు ముఖ్యంగా సమగ్ర వ్యవసాయంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ప్రధాని శాస్త్రవేత్త డాక్టర్ కె. తేజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో నీటి పొదుపు కోసం అదే విధంగా ఆరుతడి పంటల ద్వారా ముఖ్యంగా కూరగాయలు చేయడం వల్ల ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రైతాంగం పొందుతున్నారని అదేవిధంగా అగ్రో ఫారెస్ట్ విధానం ద్వారా కూడా ముఖ్యంగా జామాయిల్ మరియు సరుగుడు పెంపకం వల్ల అదాయం బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయం మార్పు అనేది గ్రామాలలో అవసరమని ముఖ్యంగా వేనవిలో రబీలో చిరుధాన్యాలు నువ్వులు వంటి పంటలను పెంచాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక మండలాల అభ్యుదయ రైతాంగం పాల్గొన్నారు.

చిరుధాన్యాల రైతుల కొరకు మిల్లెట్ కిసాన్ మేళా

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) హైదరాబాద్ చిరుధాన్యాల రైతుల కొరకు మిల్లెట్ కిసాన్ మేళా మరియు ఇండస్ట్రీ మీట్, మార్చ్ 3-4 2025న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. ఈ మేళా శాస్త్రీయ సాగు, జీవవైవిధ్య పరిరక్షణ, పోషకాహార విలువలతో కూడిన చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ లాంటి అంశాలపై, వ్యవసాయ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ఐఐఎంఆర్ ద్వారా ఏర్పరచబడిన రైతు సంఘాలు అనగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఓ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మరియు ఒడిస్సా రాష్ట్రాల నుంచి 2000 నుంచి 4000 వేల మంది పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే వివిధ చిరుధాన్యాల వంగడాల గురించి మద్దతు పథకాల గురించి ఆధునిక వ్యవసాయ యంత్రాల గురించి అవగాహన కల్పించబడుతున్నది. ఈ కార్యక్రమం ద్వారా చిరుధాన్యాల రైతులు ఆధునిక సాగు పద్ధతులు వాటి సాంకేతికతలను తెలుసుకొని ఆచరించుటకు ఉపయోగపడుతుంది.

ఐఐఎంఆర్ ప్రమోట్ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు లో ప్రేమ సాయి నవ కిసాన్ ఉద్యా నా మరియు వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా నుండి పాల్గొనడమే కాకుండా ఎఫ్ పి ఓ స్టాల్ (మైబల్ ప్రొడక్ట్స్, చిరుధాన్యాలు మరియు చిరుధాన్యాల వంటకాలు) నీ పెట్టడం జరుగుతుంది. దీనికి గాను 40 మంది గిరిజన రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి మేళా లో పాల్గొంటున్నారు. డాక్టర్. సి తార సత్యవతి డైరెక్టర్ ఐ ఐ ఎం ఆర్, డాక్టర్. సంగప్ప, డాక్టర్. శ్రీనివాస బాబు మరియు ఇతర శాస్త్రవేత్తలు కలిసికట్టుగా ఈ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ వివరాలు ప్రేమ సాయి నవకిసాన్ ఎఫ్ పి-ఓ సి ఇ ఓ ఎ. చంద్రిక తెలియజేశారు.

కాలువలో చెత్త తొలగించండి మహాప్రభో!

పరవాడ, (విశాఖ సమాచారమ్):- పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధి సమ్మంగిపాలెం గ్రామంలో కాలువలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోవడంతో అక్కడ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని చెత్త తొలగించండి మహాప్రభో అంటూ పంచాయతీ అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు. కాలువ లో నీరు నిండిపోయి దుర్వాసన వస్తుందనీ , దోమలు వృద్ధి చెందడంతో చిన్న పిల్లలు పెద్ద వాళ్ళను దోమ కాటులో జ్వరాలు బారిన పడి హాస్పిటల్ పాలవుతున్నారనీ ప్రజలు వాపోతున్నారు. కాలువలు పైన స్లాబులు లేక చిన్నపిల్లలు డ్రైనేజ్ లో పడిపోతున్నారు. గత కొంత కాలంగా డ్రైనేజీలో పారిశుధ్యం తొలగించడం లేదు మా గ్రామంలో ఒక్క అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 తేదీ మాత్రమే పారిశుధ్య పనులు పెట్టారని, మిగతా రోజుల్లో పారిశుధ్యం పూడికతీత ఎప్పుడూ తొలగించలేదని, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నాయకులు సమ్మంగిపాలెం నా దత్తత గ్రామం అని పెద్ద పెద్ద ప్రగల్భాలు పలుకుతారనీ ,మిగతా రోజుల్లో సర్పంచుకు సమ్మంగిపాలెం గ్రామం అస్సలు గుర్తుకు రాకపోవడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుందనీ గ్రామ యువకులు అంటున్నారు. ఈ విషయం పై అనేక మార్లు పంచాయతీ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఇప్పటికైనా పరవాడ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి స్పందించి పారిశుధ్య కార్మికులతో మా గ్రామంలో కాలువ పూడికతీత తొలగిస్తారని ప్రజలు విన్నవించుకుంటున్నారు.

అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముసిడివాడ పంచాయతీ లో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు గెడ్డలు, చెరువులైన నా రూట్ సపరేటు అంటున్న అక్రమార్కులు , రెవిన్యూ అధికారుల అండతో సర్వే నెం 114ఇనరవువాని చెరువు, 152, 371, 379, 388గెడ్డవాగు దర్జాగా కబ్జాకు గురైన వీటిపై జిల్లా కలెక్టరేట్లో, సిసిఎల్ లోనూ అనేక మార్లు ఫిర్యాదులు ఉన్న ఫిర్యాదులపై తప్పుడు ఎండార్మెంట్ ఇచ్చి జిల్లా ఉన్నతాధికారులను మోసం చేస్తున్న పరవాడ రెవెన్యూ అధికారులు పై తగు చర్యలు తీసుకోవాలని పెదముసిడివాడ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేలా చూడాలి

బీసీ నేత శ్రీరామ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓ బి సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సింగంపల్లి శ్రీరామ్ . మాజీమంత్రి , శాసనసభ్యులు సీనియర్ బీసీ నేత పీతాని. సత్యనారాయణ ని తమ కార్యాలయంలో గౌరవం గా కలిశారు. ఈ సందర్భంగా పీతానిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం తో సత్కరించారు. ఈ సందర్భంగా సింగంపల్లి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ పోతల ప్రసాద్ నాయుడు ఆదారి కుమారస్వామి సూచనలు మేరకు రాష్ట్రంలో ఉన్న ముఖ్య బీసీ నేతలను కలుస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీసీ కుల గణన జరగాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని స్థానిక ఎన్నికల్లో బీసీల యొక్క రిజర్వేషన్ ప్రక్రియను పెంచాలని రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పదవుల్లో 50% బీసీలకు కేటాయించాలని బీసీలు తరుపున మీ వాదన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బలంగా వినిపించాలని శ్రీరామ్మూర్తి ఎమ్మెల్యే పీతానిని కోరారు. దీనిపై స్పందించిన పీతాని సత్యనారాయణ బీసీలు మా పార్టీకి వెన్నుముక లాంటి వాళ్ళని బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు నా పోరాటం ఎల్లప్పుడూ ఉంటుందని బీసీలు తరుపున అసెంబ్లీలో తమ వాదన బలంగా వినిపిస్తామని ఈ సందర్భంగా బీసీలకు హామీ ఇచ్చారని శ్రీరామ్ తెలిపారు

జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి

జీడీ పిక్కలకు రూ.200 మద్దతు ధర ప్రకటించాలి ప్రభుత్వ మే కొనుగోలు చేయాలి

వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జీడీ పంటకు మద్దతుధర కోసం అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని గిరిజన రైతులు డిమాండ్ చేశారు. పంటలు నష్ట పోయిన రైతులకు నష్టం పరిహారం చేల్లించాలని జీడికి బోర్డు ఏర్పాటు చేయాలని పెట్టు బడులు కోసం రుణాలు మంజూరు చేసి ఉత్రాఫ్ నమోదు చేయాలని అనకాపల్లి జిల్లా వి . మాడుగుల మండలోని అవరువాడ పంచాయతీ కొండవీది గ్రామంలో సోమవారం నాడు , గిరిజన సంఘం అధ్వర్యంలో గిరిజన రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు,అనంతరం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరటి.నరసింహమూర్తి,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు.కె.భవాని మట్లాడారు, ప్రతి సంవత్సరం జీడీ పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినం వత్సరం,వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుం టాయని కానీ జీడి పంటకు మాత్రం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. దీనిపై ఈరోజు అసెంబ్లీలో చర్చించి జీడికి బోర్డును ఎర్పాటు చేయాలని డిమాండ్ చేసారు,ప్రభుత్వం జీడీ పంటను ప్రభుత్వ గుర్తించక పోవడంతో ప్రవేటు వ్యపారులు దీనిని అవకాశంగా తీసుకొని తమకు ఇష్టం వచ్చిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అగ్రహారం వ్యక్తం చేసారు ధర నిర్ణయంలో ప్రతినంవత్సరం జీడీ పిక్కలు 80 కేజీల బస్తా వ్యాపారులు 7000 రూపాయలకు మించి కొనుగోలు చేయడం లెదన్నారు.ఒక బస్తా జీడి పిక్కల నుండి 25 కేజీల పప్పు వస్తుందని కేజీ పప్పు ధర 800 రూపాయలు అంటే ఒక బస్తా పిక్కలు పలన 20 వేల రూపాయలు వస్తుందని తెలిపారు ఒక బస్తా పిక్కలు ప్రాసెసిడింగ్ కి 2000 రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు కఠిన విధంగా బస్తా జీడి పిక్కలు ధర 16,000 ప్రకటించిన ఇంకా వ్యాపారులకు 2000 రూపాయలు మిగులు తుందన్నారు దీంతో పాటు జీడి తొక్క,నూక ఇతర ఉపఉత్పత్తుల నుంచి కూడా వ్యాపారులు ఆదాయం పొందుతున్నారని తెలిపారు.దీని వలన అటు రైతులు ఇటు వినియోగ దారులు కూడా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.కాబట్టి ప్రభుత్వమే జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, డిమాండ్ చేసారు.జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్వికేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరు ద్ధరించాలి.స్థానికంగా పండిన జీడి పిక్కలు కొనుగోలు చేసిన తరువాత మాత్రమే విదేశీ జీడిపిక్కలు దిగుమతికి అనుమతించాలి. జీడి పరిశోధనా కేంద్రాలు ప్రాంతాలవారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి ఎకరాకు 9 వేల రూపాయలు రైతులకు క్షేత్రస్థాయిలో అందించాలని తెలిపారు.జీడి పంటకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని వారు డిమాండ్ చేసారు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో జీడీ పంటకు బడ్జెట్లో నిధులు కేటాయించి మద్దతు ఇచ్చి ప్రభుత్వ మే రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని కోరారు ఈకార్యక్రమంలో సోలం. పెద్ద అప్పారావు. కొప్పల. తలుపులురాజు. గదబరి. కొండమ్మ. గదబరి.పూజ. సోలం రాజులమ్మ. సోలం. ఈశ్వరమ్మ. సోలం. రాజబాబు తో పాటు అదిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే పార్టీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహేష్ బాబు నియామకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జాతీయ స్థాయి పార్టీలతో పోటీగా నిలబడిన మహారాష్ట్రకు చెందిన శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే పార్టీ) దేశవ్యాప్తంగా తన ఉనికిని చాటేందుకు కార్యవర్గాలను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ చీఫ్ (ఉపాధ్యక్షుడు) గా విశాఖపట్నం కి చెందిన సూరే మహేష్ బాబుని నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ దాకరే ఉత్తర్వులు జారీ చేశారు. స్వర్గీయ బాల్ దాకరే ఆశయాలకు అనుగుణంగా నడిపిస్తున్న శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే పార్టీ) అధ్యక్షులు బాల్ దాకరే నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శివసేన పార్టీ(ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే) అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, తనకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించినందుకు పార్టీ అధినేతలకు ఓ ప్రకటనలో శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ బాబు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా వెల్లడించారు.

ఎండీ నజీర్‌కు ఎమ్మెల్సీ కేటాయించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ముస్లిం మైనారిటీ కోటాలో ఉత్తరాంధ్ర ముస్లిం నేత, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీ కేటాయించాలని మొహమ్మదీయ యూత్ కమిటీ డిమాండ్ చేసారు. ఆదివారం చిన్నవాల్తెర్ మొహమ్మదీయ మసీద్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. మొహమ్మదీయ మసీద్ జమాత్ సభ్యులు మాట్లాడుతూ విశాఖ జిల్లా జనాభా ముస్లింలు అధికంగా ఉన్నారని, ఆ మేరకు చట్టసభల్లో సరైన ప్రతినిదుల్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మదీయ మసీద్ జమాత్ మరియు యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గృహ హింస,పరకట్నం కేసులో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5 వేలు జరిమానా

అనకాపల్లి 13వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో తేది.20.02.2015 వ సం.ఫిబ్రవరి 2 వ తేదీన నమోదైన 498 ఎ ఐపిసి, 3 & 4 డి.పి ఆక్ట్ కేసులో, ముద్దాయి జామి అప్పలరాజు పై అనకాపల్లి 13వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఇంచార్జ్ జడ్జి శ్రీమతి బి.వి.విజయలక్ష్మి తీర్పును వెలువరించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.దీనికి సంబంధించిన కేసు వివరాలు ఆయన వెల్లడించారు.2007 సం.లో జామి ధనలక్ష్మి కి జామి అప్పలరాజుతో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు - నందిని (5 సం.), శశేఖ (3 సం.) ఉన్నారు. అదనపు కట్నం కోసం భర్త అప్పలరాజు మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని ధనలక్ష్మి, అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో తేది. 20.02.2015 ఉదయం 12:30 గంటలకు ఫిర్యాదు చేయగా,ఈ ఫిర్యాదు మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు.ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్.మృణాళిని సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు నిందితుడికి 1 సంవత్సరం కారాగార శిక్ష మరియు రూ.5,000/- జరిమానా విధిస్తూ తీర్పును ప్రకటించింది.ఈ తీర్పు సాధన లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్.మృణాళిని, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులు అహర్నిశలు శ్రమించి తీర్పును పొందటానికి కృషి చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు.

ద్వితీయ ఇంటర్ పరీక్షకు 144 మంది గైరు హాజరు

ఒకేషనల్ పరీక్షకు 80 మంది గైరు హాజరు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షకు

జి.మాడుగుల/పాడేరు, (విశాఖ సమాచారమ్):- ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైన విషయం విదితమే. సోమవారం జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -2 కు 5,454 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 5,310 (97.36%) మంది హాజరయ్యారని, మిగిలిన 144 మంది గైరు హాజరు అయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. అప్పలరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ రెండవ సంవత్సరం పరీక్షకు 1,215 మంది హాజరు కావలసి ఉండగా 1,135 (98.42%) మంది హాజరయ్యారని, మిగిలిన 80 మంది గైరు హాజరయ్యారని తెలిపారు.మరో పక్క ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలకు మొదటి రోజైన సోమవారం 1,563 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 1,302 (83.30%) హాజరయ్యారని మిగిలిన 261 మంది గైరు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు తెలిపారు.

ఈ నెల 11న గొర్రెలు, మేకల పెంపకందారులధర్నా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- గొర్రెలు,మేకల అభివృద్ధి-పెంపకం దారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ.2500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 11 న గుంటూరులో గొర్రెల, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ పిలుపునిచ్చారు.మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన సమావేశం జరిగింది ముందుగా సంబంధించిన కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, మాంసం ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించడంలో నిరంతరం గొర్రెల, మేకల పెంపకందారులు శ్రమిస్తున్నారన్నారు . గొర్రెలు, మేకలు పెంచుతూ 5లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. తరతరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల పెంపకందారులు అన్ని రకాలుగా వివక్ష గురవుతున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత వైద్యం సౌకర్యాలు కల్పించకపోవడంతో పుట్టిన 100గొర్రె పిల్లల్లో 20 నుంచి 30శాతం చనిపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. పశు సంవర్ధక అధికారులు సకాలంలో వైద్య సౌకర్యాల కల్పనలో విఫలమవుతున్నారనివిమర్శించారు . గొర్రెల, మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చేందుకుగాను మార్చి 11వ న గుంటూరులోని గొర్రెల మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో గొర్రెల, మేకల పెంపకం దారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈగలఅప్పారావు, ఉప్పిలి ఆదినారాయణ, కడు పుట్టల అప్పారావు, ఐతా రమణ,యు.నూక అప్పారావు, సి హెచ్ అప్పలరాజు పాల్గొన్నారు

ఆశాల శిక్షణా కార్యక్రమం పాల్గొన్న డిఎంహెచ్ఓ రవికుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి): - అనకాపల్లి జిల్లా లో నూతనం గా జాయిన్ అయిన 64 మంది ఆశాలకు విశాఖపట్నం లోని ఇండక్షన్ శిక్షణా కేంద్రం మహిళా ప్రాంగణం ఫిబ్రవరి 24 నుండి మార్చి 3 వరకు వారం రోజుల శిక్షణా కార్యక్రమం కు శనివారం అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. రవికుమార్ హాజరయ్యారు. శిక్షణ పొందుతున్న ఆశా లకు పలు సూచనలు అందజేశారు. అలాగే శిక్షణ లో వారు ఏమి నేర్చుకున్నారో తెలుసుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 3 వ తేది వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, జిల్లా ఘనంకాధికారి రామచంద్రరావు, డీపీహెచ్ఎన్ఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవగాహన



విశాఖపట్నం, విశాఖ సమాచారమ్: రోటరీ క్లబ్ (వైజాగ్ ఎల్కెటి) ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని ఓమ్నీ ఆస్పత్రిలో ఆదివారం ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో రోగికి రూ. 3 వేల విలువైన పరీక్షలు ఉచితంగా చేయడమే కాకుండా.. వైద్య నిపుణులు ఉచిత సలహాలు అందజేశారు. బీపీ, బ్లడ్ సుగర్, ఈసీజీ, ఎకో, ఎముక ఖనిజ సాంద్రత తదితర పరీక్షలు చేశారు.

పీడీజి విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనరల్ ఫిజిషియన్, కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్స్ వైద్యులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రోగులు హాజరయ్యారు.

తెలుగుసినిమారంగంలో కృష్ణవేణిగారిది సువర్ణాధ్యాయం

వెంకయ్యనాయుడు

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- చలన చిత్ర నటిగా, నిర్మాతగా, నేపద్య గాయనిగా శోభనచల స్టూడియో అధినేతగా కృష్ణవేణి తెలుగు సినిమారంగంలో ఓ సువర్ణ అధ్యాయం, మీర్జాపురం రాజావారిని వివాహం చేసుకొని తెలుగు సినిమారంగంలో బహుముఖాలుగా ఎదిగిన నటీమణి అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కృష్ణవేణి సంస్మరణ సభ హైదరాబాద్, ఫిలింనగర్ లో జరిగింది. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆ నాటి నటీమణులందూ ప్రతిభావంతులేనని, నటనతో పాటు పాటలను కూడా స్వయంగా పాడుకునేవారని కృష్ణవేణి విలక్షణమైన నటి అని అన్నారు.

1949లో ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించిన మనదేశం చిత్రంలో నందమూరి తారకరామారావును పరిచయం చేసిన ఘనత కృష్ణవేణిదేనని, అలాగే అక్కినేని నాగేశ్వరరావుతో కీలుగుఱ్ఱంతో స్టార్ స్టేటస్ కూడా మీర్జాపురం రాజా, కృష్ణవేణి దంపతుల వల్లనే వచ్చిందని వెంకయ్యనాయుడు గుర్తు చేశారు.

మనదేశం పజ్రోత్సవ వేడుకలు విజయవాడలో జరిగినప్పుడు కృష్ణవేణి పాల్గొన్నారని ఆమెను సత్కరించే అవకాశం తనకు వచ్చిందని చెప్పారు. 102 సంవత్సరాల పరిపూర్ణమైన జీవితాన్ని గడిపి ఎందరో నటీనటులకు ఆదర్శంగా, మార్గదర్శకంగా కృష్ణవేణి ఉన్నారని వ చెప్పారు.

కృష్ణవేణమ్మ జీవితంపై అద్భుతమైన షార్ట్ ఫిల్మ్ ని రూపొందించిన సీనియర్ జర్నలిస్ట్ భగీరథను వెంకయ్యనాయుడు అభినందించారు.

మాగంటి మురళీమోహన్, డా. పరుచూరి గోపాలకృష్ణ, నిర్మాతలు కె.ఎస్. రామారావు, కైకాల నాగేశ్వరరావు, తుమ్మల ప్రసన్న కుమార్, కాట్రగడ్డ ప్రసాద్, రోజా రమణి, పూర్ణ విశ్వనాథ్, గుమ్మడి గోపాలకృష్ణ, అక్కినేని వెంకట్, అక్కినేని నాగసుశీల తదితరులు ప్రసంగించారు.

పలువురు నటీనటులు, సాంకేతిక నిపుణులు తరలివచ్చి కృష్ణవేణి కి నివాళులు అర్పించారు.

కృష్ణవేణమ్మ మునిమనవరాలు డా. సాయిప్రియ జాస్తి వందన సమర్పణ చేశారు.

మార్చి 1 నుంచి "మహిళా సాధికారత వారోత్సవాలు"

- ఘనంగా నిర్వహించిన అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ
- బొజ్జన్నకొండ వద్ద మహిళా పోలీసు కుటుంబ సభ్యులతో విహారయాత్ర - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా వారి ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనల ప్రకారం, మార్చి 1వ తేదీ నుండి జిల్లాలో "మహిళా సాధికారత వారోత్సవాలు" నిర్వహించబడుతున్నాయి అని,ఈ ఉత్సవాలు మార్చి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి అని డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి ఆధ్వర్యంలో, మహిళా పోలీస్ కుటుంబ సభ్యులతో బొజ్జన్నకొండ వద్ద విహారయాత్ర నిర్వహించబడింది.ఈ విహారయాత్రలో భాగంగా ఆటపాటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుందని, ఇందులో మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పాటలు పాడి, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, స్వామి నాయుడు, వెంకటనారాయణ మరియు ఎస్సులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రాములమ్మ, అలాగే పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన కె శ్రీనివాసరావు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- ఈ నెల 1మరియు 2 తేదీల్లో కి,నే,,గౌరిశెట్టి రత్నమ్మ మెమోరియల్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పెదగంట్యాడ సిడబ్ల్యుసి విశాఖ జిల్లా పోటీలు నిర్వహించిన పోటీల్లో అనకాపల్లి జిల్లా నర్సీపట్లం రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాసరావు (హెచ్ సి నెం.1335) 52 సంవత్సరముల మాస్టర్స్ కేటగిరిలో బెంచ ప్రెస్లో 95 కేజులు మరియు రెడ్ లిఫ్టు లో110 కేజుల విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకము సాధించిన కే శ్రీనివాసరావుని మై డ్రీమ్ ఫిట్నెస్ జిమ్ కోచ్ డి లోపరాజును ట్రైన్ డిఎస్పీ చైతన్య ,రూరల్ సిఐ ఎల్ రేవతమ్మ ,టౌన్ సిఐ గోవిందరావు,రూరల్ ఎస్ఐ రాజారావు అభినందించారు. ట్రైనీ డీఎస్పీ మాట్లాడుతూ జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు అర్హత సాధించినందుకు సంతోషంగా ఉందని అన్నారు.భవిష్యత్ లో మరిన్ని పతకాలు సాధించాలని కోరినట్లు తెలిపారు.

జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి లేదు

పాడేరు, (విశాఖ సమాచారమ్):- జిల్లాలో ప్రస్తుతం త్రాగు నీటి ఎద్దడి లేదని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే 08935 298900 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారి కె.ఎస్ జవహర్ కుమార్ తెలిపారు. , జిల్లాలోని 22 మండలాల పరిధిలో గల 427 గ్రామ పంచాయతీలలో 4,860 ఆవాసాలు ఉన్నాయని అందులో సుమారు 10,38,000 జనాభా నివశిస్తున్నారని వారికి రక్షిత మంచి నీరు అందించడమే లక్ష్యంగా, జిల్లా కలెక్టర్ శ్రీ ఎం ఎస్ దినేష్ కుమార్ వారి సూచనలు మేరగ్రామీణ నీటి సరఫరా విభాగం కృషి చేస్తోందని డిఆర్ఇఇ సృష్టం చేసారు.ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి ప్రారంభమైన సమ్మర్ క్రాష్ ప్రొగ్రాం కింద జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలను పరిశీలించడం జరిగిందని అన్ని పథకాలు పని చేస్తున్నాయని సేర్కొన్నారు. 2,237 పిడబ్ల్యుఎస్ పథకాలు గాను ఇప్పటివరకు 1,568 పథకాలు పరిశీలించి అవసరమైన పథకాలకు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు.

స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుక ఏర్పాట్లు పరిశీలించిన రాంకీ

- ఆలయం లో మరమ్మతుల తక్షణమే చేయించండి
- అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రామ్కీ)

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి): జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి భీమర శెట్టి రామకృష్ణ (రామ్కీ) స్థానిక దేవునిగుమ్మ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఈనెల 10 వ తారీఖున అత్యంత ఘనంగా నిర్వహించుటకు, భక్తులకు కావలసిన సౌకర్యములు మెరుగుపరుచుటకు కావలసిన ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేసి తక్షణం స్వామివారి ఆలయానికి కావలసిన మైనర్ రిపేర్లను చేయించి పెయింటింగ్స్, లైటింగ్, మహిళల మరుగుదొడ్లు తక్షణం చేయించవలసినదిగా పాలకవర్గానికి సూచించారు.

సినిమా

అలాంటి వారికి దూరంగా ఉండండి

బాలీవుడ్ నటి బిపాసా బసు, ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్పై సింగర్ మికా సింగ్ ఇప్పటికే పలుమార్లు తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ దంపతుల వల్ల తాను ఆర్థికంగా ఎంతో నష్టపోయానని పలు ఇంటర్వ్యూల్లో ఆవేదన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలోనే తాజాగా బిపాసా బసు షేర్ చేసిన సోషల్మీడియా పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది. విషపూరితమైన వ్యక్తులకు దూరంగా ఉండాలంటూ అందులో రాసి ఉండటం చర్చనీయాశంగా మారింది.

"విషపూరితమైన స్వభావం కలిగిన వ్యక్తులు అల్లర్లు సృష్టిస్తారు. తప్పు ఏదైనా సరే నిందలు మాత్రం ఎదుటి వ్యక్తుల మీదే వేస్తారు. ఆ తప్పునకు బాధ్యత మాత్రం వహించరు. అలాంటి వ్యక్తులకు ఎప్పుడూ దూరంగా ఉండాలి. ఆ భగవంతుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి" అని రాసి ఉన్న ఒక సందేశాత్మక పోస్టును బిపాసా తాజాగా ఇన్స్టా స్టోరీస్లో షేర్ చేశారు. సింగర్ వ్యాఖ్యలను తిప్పుకొట్టేందుకే పరోక్షంగా ఆమె ఈ పోస్ట్ పెట్టి ఉంటారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు.

అసలేం జరిగిందంటే:

బిపాసా బసు, ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్ నటించిన 'డేంజరస్' వెబ్ సిరీస్కు మికా సింగ్ నిర్మాతగా వ్యవహరించారు. ఆ సిరీస్ షూట్ కోసం లండన్కు వెళ్లినప్పుడు బిపాసా దంపతులు నాటకాలు ఆడారని, షూట్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపించేవారు కాదని ఆయన ఆరోపించారు. వారి వల్లనే రూ.4 కోట్ల బడ్జెట్ కాస్తు రూ.14 కోట్లు అయిందన్నారు. వారి ప్రవర్తన చూశాక నిర్మాతగా మారినందుకు ఎంతో బాధపడ్డానని చెప్పారు. 'వాళ్లు నాదు నాకు చేసిన నష్టానికే ఈనాడు ఆ దంపతులకు ఏ పనీ లేకుండా పాయింది' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తండేల్ వస్తోంది

శ్రీకాకుళంలోని ఓ మత్స్యకారుల కుటుంబానికి చెందిన వ్యక్తి రాజు (నాగ చైతన్య). తన స్నేహితురాలు సత్య.. అలియాస్ బుజ్జితల్లి (సాయి పల్లవి). చిన్నతనం నుంచి ఒకరంటే మరొకరికి ఇష్టం. ఏటా రాజు వేటకు వెళ్లి కొన్ని నెలల పాటు సముద్రంలో ఉండాల్సి వస్తుంది. ఈ సారీ వేట నుంచి రాగానే వివాహం చేసుకోవాలను కుంటారు ఈ జంట. ఓ రోజు భారీ తుపానులో చిక్కుకున్న రాజు అతని బృందం భారతీయ సరిహద్దులు దాటి పాకిస్థాన్లోకి ప్రవేశిస్తారు. ఆ తర్వాత వీళ్ల ప్రేమ కథ ఏ తీరం చేరిందో తెలియాలంటే 'తండేల్' సినిమా చూడాల్సిందే. నాగచైతన్య, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో చందూ మొండేటి తెరకెక్కించారు. బన్నీ వాసు నిర్మించారు. థియేటర్లలో విడుదలై అలరించిన ఈ సినిమా ప్రముఖ ఓటీటీ నెట్ఫ్లెక్స్ వేదికగా మార్చి 7నుంచి ప్రసారం కానున్నట్లు ప్రకటించింది చిత్రబృందం.

'మ్యాడ్ స్క్వేర్' విడుదల తేదీని అందుకే మార్చాం: నిర్మాత నాగవంశీ

వినోదాత్మక చిత్రంగా అందరి ఆదరణ పొందిన 'మ్యాడ్' చిత్రానికి సీక్వెల్గా రూపొందుతున్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్. పార్ట్-1 చిత్రంలో తమ నటనతో ఆకట్టుకున్న నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో కూడా నవ్వులు పూయించడానికి సిద్ధంగా ఉన్నారు. దర్శకుడు కె.వి. అనుదీప్, ప్రియాంక జవాల్కర్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తారు. శ్రీకర స్టూడియోస్తో కలిసి సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కళ్యాణ్ శంకర్ దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.

ఇటీవల ఈ చిత్రం టీజర్ను కూడా విడుదల చేశారు. కాగా మొదటగా ఈ చిత్రాన్ని మార్చి 29న విడుదల చేస్తున్నామని నిర్మాత నాగవంశీ ప్రకటించారు. అయితే ఇప్పుడు చిత్రాన్ని ఒకరోజు ముందుగానే మార్చి 28న విడుదల చేస్తున్నామని ప్రకటించారు. ఈ విషయంపై నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ "డిస్ట్రిబ్యూటర్ల సలహా మేరకు సినిమా విడుదల తేదీని ఒకరోజు ముందుకు మార్చాం. మార్చి 29న అమావాస్య ఉండడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ మార్పు మా సినిమా వసూళ్లకు మరింత ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను" అన్నారు.

"మా సినిమాతో పాటు అదే రోజు విడుదల కాబోతున్న నితిన్ సినిమా 'రాబిన్ హుడ్' కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఇక 'మ్యాడ్ స్క్వేర్, రాబిన్ హుడ్ రెండు చిత్రాలు ఎంటర్టైన్మెంట్ తరహా చిత్రాలే కావడంతో ట్రేడ్లో ఈ రెండు చిత్రాలపై మంచి ఆసక్తి నెలకొని ఉంది. అయితే సినిమా విడుదల తేదీని మార్చడం కూడా 'మ్యాడ్ స్క్వేర్'కు వసూళ్ల విషయంలో ప్లస్ అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

ఐపీఎస్ కంటే ఫిల్మ్ మేకింగ్ కష్టమైంది

'యానిమల్' చిత్రాన్ని తెరకెక్కించి సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. ఇప్పుడాయన 'యానిమల్ పార్క్'ను తెరకెక్కించే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ పాడ్క్యాస్ట్లో పాల్గొన్న సందీప్ పలు సినీ విశేషాలను పంచుకున్నారు. 'యానిమల్' సినిమాపై వచ్చిన విమర్శలకు మీరెమంటారు? అని అడగ్గా సందీప్ స్పందిస్తూ.. "గతంలో ఓ మాజీ ఐపీఎస్ అధికారి ఓ సీరియస్ ఇంటర్వ్యూలో 'యానిమల్' లాంటి సినిమా తీయకూడదు. ఆ సినిమా సమాజాన్ని పదేళ్లు వెనక్కితీసుకెళ్లింది అన్నారు. ఆయన అలా అనడం నన్ను బాధించింది. ఆయన మాట్లాడిన తీరు చూస్తే నేనేదో నేరం చేసినట్లు అనిపించింది. ఆయన అనవసరంగా నా సినిమా గురించి తీవ్ర విమర్శలు చేశారనిపించింది. చాలా కోపం వచ్చింది. కానీ.. అప్పుడు నేను ఒక్కటే అనుకున్నా.. దిల్లీకి వెళ్లి కోచింగ్ తీసుకుని ఓ రెండేళ్లు, మూడేళ్లు కష్టపడితే ఐపీఎస్ కావొచ్చు. వాటికోసం పుస్తకాలు కూడా ఉంటాయి. కానీ ఓ ఫిల్మ్ మేకర్.. రచయిత కావాలంటే ఎలాంటి కోర్సులు, టీచర్లు ఉండరు. సొంతంగా నేర్చుకోవాలి" అని చెప్పుకొచ్చారు.

ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ మూవీ.. అంచనాలకు మించి

ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న చిత్రంపై నిర్మాత రవిశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటి వరకూ చూడని విభిన్న కథతో ఆ సినిమా రూపొందుతోందని తెలిపారు. అందరి అంచనాలకు మించి వసూళ్లు చేస్తుందన్నారు. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీ నక్షెత్ర మీట్లో నిర్మాత మాట్లాడారు.

ఎన్టీఆర్- ప్రశాంత్ కాంబో సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్న సంగతి తెలిసిందే. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మాతృకలో టైటిల్ 'డ్రాగన్' (తమిళ్లో). ఇదే విషయాన్ని గుర్తుచేస్తూ.. "ఎన్టీఆర్ 'డ్రాగన్'కి తమిళ్లో వేరే టైటిల్ పెడతారా?" అని ఓ విలేకరి ప్రశ్నించగా రవిశంకర్ స్పందించారు. 'డ్రాగన్' టైటిల్తో వచ్చిన ఈ సినిమా హిట్ కావడం ఆనందంగా ఉందన్నారు. అయితే, ఎన్టీఆర్ సినిమా హై వోల్టేజ్తో కూడిన సినిమా అని, అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల ప్రారంభమై, శర వేగంగా జరుగుతోంది.

భూ సేకరణ చట్టం పై ఏయూలో సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, విశాఖపట్నం వారు సంయుక్తంగా సోమవారం నాడు పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్లో " భూ సేకరణ చట్టం - సమస్యలు , సవాళ్లు " అనే అంశంపై సదస్సు నిర్వహించారు . సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం స్వాగతోపన్యాసం చేసారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ స్కూల్లోని చెందిన మాజీ ప్రొఫెసర్ కె .ఎస్. ఆర్. ఎస్ .శర్మ ముఖ్య ప్రసంగం చేస్తూ "భూసేకరణ చట్టం అనేది ప్రభుత్వం లేదా ప్రభుత్వ-ఆమోదిత సంస్థలు ప్రజల భూములను సేకరించడానికి ఉపయోగించే చట్టపరమైన ప్రక్రియ. ఈ చట్టం ప్రజల భూములను సేకరించడానికి అనుమతిస్తుంది, కానీ ఇది తరచుగా వివాదాస్పదంగా ఉంటోంది అన్నారు.

భూముల సేకరణ ప్రక్రియ భూముల సేకరణ ప్రక్రియ తరచుగా పారదర్శకంగా లేదా న్యాయంగా ఉండదు. ప్రజలు తమ భూములను కోల్పోయే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు.

భూముల సేకరణ కోసం ప్రజలకు అందించే పరిహారం తరచుగా సరిపోదు. ప్రజలు తమ భూములను కోల్పోయినప్పుడు వారికి సరిపడా పరిహారం అందించబడదని తెలియజేశారు.

భూముల సేకరణ పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పారు. ప్రత్యేక అతిథిగా రీజనల్ ఎంప్లాయిమెంట్ అధికారి టి. అనిల్ కుమార్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ , విశాఖపట్నం బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎన్.సాంబశివ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు ప్రొ.విధ్రాజు, డా.సత్యనారాయణ, డా. హరీష్, డా. రత్న రాజు, డా. పీవీ రామ్, డా.రంగనాథ్ రాయ్, డా. నాగరాజు ,డా. దంతేశ్వర్రావు, డా.ప్రసాద్, డా.ప్రియాంక, సొనాలి, విద్యార్థులు , స్కాలర్స్ పాల్గొన్నారు.

టెన్త్ హాల్ టికెట్లు విడుదల

అమరావతి: ఏపీలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను విద్యాశాఖ సోమవారం మధ్యాహ్నం విడుదల చేసింది. https://bse.ap.gov.in/ వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వాట్సాప్ (9552300009) సర్వీస్ 'మన మిత్ర'లోనూ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. అందులో ఎడ్యుకేషన్ సర్వీసెస్ సెలక్ట్ చేసుకుని అప్లికేషన్ నంబర్/ డేట్ ఆఫ్ బర్త్ ఎంటర్ చేసి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపింది. ఇదే విషయాన్ని మంత్రి నారా లోకేశ్ తన ఖాతాలో పోస్టు చేశారు. టెన్త్ పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

రాఘవేంద్ర మిశ్రాకు విశ్వ ప్రతిభా అవార్డు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- నేపాల్‌గంజ్ (నేపాల్)లో జరిగిన అంతర్జాతీయ గౌరవ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త, సాహిత్యకారుడు రాఘవేంద్ర మిశ్రా విశ్వ ప్రతిభా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా శబ్ద ప్రతిభా బహు ప్రాంతీయ సమ్మాన్ ఫౌండేషన్ (నేపాల్) నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ ఆనంద్ గిరి మాయలు అధ్యక్షత వహించారు. కపిల్ అగర్వాల్‌ను నేపాల్ ప్రభుత్వ వ్యవసాయ, భూ శాఖ మంత్రి భండారి లాల్ అహిర్, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి బాద్నా కర్కి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుండి కమల్ సింగ్ బైద్, ప్రధాని మోదీ స్నేహితుడు, అహ్మదాబాద్ నివాసి డాక్టర్ జస్వాయ్ పటేల్, పారిశ్రామికవేత్త నందలాల్ వైశ్య, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఆసీస్‌ను ఈసారి వదలొద్దు..

హ్యాట్రిక్ విజయాలతో టీమ్‌ఇండియా జోష్

దుబాయ్: ప్రతి టోర్నీలోనూ టీమ్‌ఇండియాను వదిలిపెట్టకుండా వెన్నంటే వస్తూ సై అంటూ సవాల్ విసిరేందుకు ఆస్ట్రేలియా జట్టు సిద్ధమవుతుంది. గత వన్డే ప్రపంచ కప్, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌తోపాటు పొట్టి కప్ సూపర్ 8 పోరులో ఇరుజట్లూ తలపడ్డాయి. తాజాగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్‌లోనూ భారత్‌ను ఢీకొట్టేందుకు ఆసీస్ దూసుకొచ్చింది. మరి ఇరుజట్ల బలాలు, క్రికెటర్ల ఫామ్‌పై ఓ లుక్కేద్దాం.

గ్రూప్ స్టేజ్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్‌ఇండియా జోష్ మీదుంది. తాజాగా ఓ మోస్తరు లక్ష్యం నిర్దేశించి మరీ కివీస్‌ను చిత్తు చేసిన భారత్ కీలకమైన సెమీస్‌కు సిద్ధమవుతోంది. దుబాయ్ వేదికగానే ఈ మ్యాచ్ ఉండటంతో టీమ్‌ఇండియానే ఫేవరెట్ అని అనడంలో సందేహం లేదు. కానీ, మెగా టోర్నీల్లో ఆస్ట్రేలియాను తక్కువగా అంచనా వేయకూడదు. అందుకు ఉదాహరణ గత వన్డే ప్రపంచ కప్. ఆరంభంలో తడబాటుకు గురైనా.. ఫైనల్‌కు చేరుకొని భారతికే షాక్ ఇచ్చి కప్‌ను ఎగరేసుకుపోయింది. ఇప్పుడు కూడా అంతే. తొలుత ఈ స్కాడ్‌ను చూసిన క్రీడా పండితులు కనీసం గ్రూప్ స్టేజ్‌ను కూడా దాటడం కష్టమేనని అభిప్రాయపడ్డారు. దానికి కారణం.. ఇతర జట్లలో మాదిరిగా స్టార్ పేసర్లు ఆసీస్‌కు లేరు. దాదాపు అంతా కొత్తవారే. ఒకేఒక్క స్పెషలిస్ట్ స్పిన్నర్ ఆడమ్ జంపాలోనే ఆ జట్టు బరిలోకి దిగుతోంది. గ్రూప్ స్టేజ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లు 350ం పరుగులు రాబట్టారంటే ఆసీస్ బౌలింగ్ ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. అఫ్గాన్ కూడా 270ం పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి పేసర్లు లేకపోవడంతో ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలహీనంగా మారింది. వీరంతా గాయాలకారణంగా టోర్నీకి ముందే దూరమైన సంగతి తెలిసిందే. స్పెన్సర్ జాన్స్, నాథన్ ఎల్లిస్, ద్వారిషూస్.. ఉన్నప్పటికీ అంతర్జాతీయస్థాయిలో వారికి అనుభవం తక్కువ. భారత్‌తో పోలిస్తే ఆసీస్ పేస్ విభాగం బలహీనమైందే.

ఆసీస్‌కు బ్యాటింగే బలం

ఈసారి ఆస్ట్రేలియా ప్రధానంగా బలమైన బ్యాటింగ్‌తోనే బరిలోకి దిగింది. అంతర్జాతీయ మ్యాచులందే.. అదీనూ భారత్‌పై దూకుడుగా ఆడే ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వచ్చాడు. ఇంగ్లండ్‌పై విపరమైన అతడు అఫ్గాన్‌పై హాఫ్ సెంచరీ సాధించాడు. ఇక మాథ్యూ షార్ట్ కూడా నిలకడగా ఆడుతున్నాడు. కానీ, గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. అతడి స్థానంలో ఆలిరౌండర్ కూపర్ కొన్నోల్లిని ఆసీస్ మేనేజ్‌మెంట్ స్క్వాడ్‌లోకి తీసుకుంది. షార్ట్‌కు బదులు ఓపెనర్‌గా జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువ. ట్రావిస్ హెడ్ మాదిరిగా దూకుడుగా ఆడే జేక్‌తో భారత బౌలింగ్‌కు ప్రమాదం తప్పదనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. మిడిలార్డర్‌లో లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లు. మొన్నటివరకు ఫామ్ కోల్పోయి ఇబ్బందిపడిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా బ్యాటిను రుళిపించడం మొదలుపెట్టాడు. వీరంతా ఐసీసీ టోర్నీల్లో చెలరేగిపోయే బ్యాటర్లు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ క్లాస్ ఆటగాడు. అతడికి ఫామ్‌తో సంబంధం లేదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టగలిగే సమర్థుడు.

భారత్ అన్ని విభాగాల్లో..

టీమ్‌ఇండియా అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లోనే ఆడేస్తోంది. తొలి రెండింట్లో భారత్ మొదట బౌలింగ్ చేసింది. లక్ష్య ఛేదనలో మన బ్యాటర్లు అదరగొట్టారు. టాప్ ఆర్డర్ రాణించడంతో అలవోకగా విజయం సాధించారు. ఇక గ్రూప్ స్టేజ్‌లో అఫ్గానిస్థాన్ తేల్చిన కివీస్‌తో పోరులో మాత్రం టాప్ 3 బ్యాటర్లు త్వరగా పెవిలియన్‌కు చేరారు. దీంతో మిడిలార్డర్‌కు కఠిన పరీక్ష ఎదురైంది. ఇందులో భారత్ డిస్టింక్షన్‌లో పాసైంది. బౌలర్లకు సహకారం లభించిన దుబాయ్ పిచ్‌పై 250 పరుగుల టార్గెట్‌ను ఉంచడమంటే సాధారణ విషయం కాదు. ఇక మిగతా బాధ్యతను మాకు వదిలేయండంటూ భారత బౌలర్లు ముందుకొచ్చారు. ఆ లక్ష్యాన్ని కాపాడి అద్భుత విజయాన్ని అందించారు. ఇందులో కీలకపాత్ర నలుగురిలో కూడిన స్పిన్ విభాగానిదే. స్పాట్‌లో ఐదుగురిని తీసుకుని.. కివీస్‌తో మ్యాచ్‌లో నలుగురిని బరిలోకి దింపి సానుకూల ఫలితం రాబట్టిన భారత మేనేజ్‌మెంట్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇటు ఫీల్డింగ్‌లోనూ చాలా మెరుగైంది. పరుగులను ఆపడమే కాకుండా.. క్యాచ్‌లను ఒడిసిపట్టి శభాష్ అనిపించారు. దుబాయ్‌లో మరోసారి 'నలుగురు' స్పిన్నర్లనే ప్రయోగిస్తారా? లేదా? అనేది సెమీస్ రోజు నిర్ణయించే అవకాశం ఉంది.

ఎవరు మెరుగ్గా రాణిస్తే..

మనం ఇప్పటివరకు ఫామ్, బలాల గురించి చర్చించాం. ఇక మ్యాచ్ విషయానికొచ్చేసరికి ఇవన్నీ కీలకమే కానీ ఇవే గెలిపిస్తాయని చెప్పలేం. ఆ రోజు మ్యాచ్‌లో ఎవరైతే అత్యుత్తమ ప్రదర్శన చేస్తారో వారిదే విజయం. గత వన్డే ప్రపంచకప్ ఫైనలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు వరుసగా పది మ్యాచుల్లో గెలిచి ఫైనల్‌కు వచ్చిన టీమ్‌ఇండియాను ఆసీస్ ఓడించింది. స్వదేశంలో జరిగినప్పటికీ భారత్ పరాజయం పాలైంది. కప్‌ను కోల్పోయింది. ఇప్పుడు కూడా వారి ఆటగాళ్ల ఫామ్‌ను అంచనా వేస్తూ మెరుగైన ప్రదర్శన చేస్తేనే ఆసీస్‌ను ఓడించేందుకు అవకాశం ఉంటుంది. పైన అనుకున్నట్లుగా ఐసీసీ టోర్నీలంటే పూర్తి శక్తిసామర్థ్యాలను వెచ్చించి మరీ ఆడటం ఆసీస్ ప్రత్యేకత. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫిని కైవసం చేసుకోవాలంటే టీమ్‌ఇండియా ముందు ఆసీస్ అనే అడ్డంకిని అధిగమించాలి.

105 మ్యాచ్‌లు.. 344 వికెట్లు

కట్ చేస్తే షాకింగ్ రిటైర్మెంట్

విదర్భ స్టార్ అఫ్ స్పిన్నర్ అక్షయ్ వాఖరే కీలక నిర్ణయం తీసుకున్నాడు. రంజి ట్రోఫీ 2024-25 సీజన్ ఫైనల్ విజయనంతరం వాఖరే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. నాగ్‌పూర్ వేదికగా కేరళతో జరిగిన రంజి ట్రోఫీ ఫైనల్లో విదర్భ విజయం సాధించింది. ఫైనల్ డ్రాగా ముగిసినప్పటికీ.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విదర్భ ఛాంపియన్‌గా అవతరించింది.

అయితే ఈ మ్యాచ్‌లో వాఖరేకు ఆడే అవకాశం లభించలేదు. అతడు చివరగా తమిళనాడుతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో విదర్భకు ప్రాతినిధ్యం వహించాడు. 'రంజి చాంపియన్ జట్టులో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. విజేతగా వీడ్కోలు పలకడం కంటే ఇంకేం కావాలి. 100 మ్యాచ్‌ల అనంతరం తప్పుకోవాలని నిర్ణయించుకున్నా. కానీ జట్టు అవసరాల దృష్ట్యా సీజన్ ముగిసేవరకు కొనసాగాను' అని 39 ఏళ్ల వాఖరే వెల్లడించాడు.

2006-07 రంజి సీజన్‌తో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన అక్షయ్.. విదర్భ క్రికెట్ చరిత్రలో తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకున్నాడు. తన సంచలన ప్రదర్శనతో విదర్భకు ఎన్నో చారిత్రక్మక విజయాలను అందించాడు. మూడోసారి విదర్భ విజేతగా నిలవడంతో వాఖరే తనవంతు పాత్ర పోషించాడు. దేశవాళీల్లో 105 మ్యాచ్‌లాడిన ఈ కుడిచేతి వాటం స్పిన్నర్ 344 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. అతడి ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 3 పది వికెట్ హాల్స్, 21 ఫైవ్ వికెట్ హాల్స్ ఉన్నాయి.

FOR SALE
2BHK Flat,
Carpet Area 1334 Sq ft,
North Facing,
Fully furnished,
2nd Floor, Block SM,
Paramount Towers,
Shriram Panorama Hills,
1 Law College Road, Endada,
Visakhapatnam - 530045
owner - 9014436890

Fly High With Your Dreams
• Are you a B.Tech Fail?
• Troubling with Backlogs/ Detained?
• Worrying about Future?
Save Your Gap Years
Get B.Tech in Fast Track Mode for all Branches
Admissions Opened for Best Universities in South India & North India
EDUXA
Career Guidance Services
CALL FOR MORE INFO
HYDERABAD- KPHB:- +91 970 4040 276
KADAPA - Y JUNCTION
+91 9949 393809 +91 7674 090494

S.K.WATERPROOFING WORKS
Water Proofing Applicators
FREE Estimates
We Undertake : Water Leakage Works Like Bathroom Leakage, Terrace Leakages, Water Tank Leakage, Protective Coatings, Structural Repairs, Pressure Grouting, Anchor Fixing, Expansion Joint Treatment, Crack Filling, Core Cutting & Concrete Cutting
Contact:
9440438024, 8897229258
e-mail: skwaterproofingworks@gmail.com

BALAJI PLYWOOD & DOORS
PLYWOOD | DOORS | LAMINATES | HARDWARE
DESIGNER PANELS | KITCHEN BASKETS | MARBLE SHEETS
CHARCOAL PANELS | ACRYLIC SHEETS | LOUVERS | VENEERS
WPVC BOARDS, FRAMES & DOORS
QUALITY PRODUCTS AT COMPETITIVE PRICES
PH: 8712748729, 9848025560

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77970.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.